# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి | శనివారం, | పేజీలు : 8
సంపుటి : 2 సంచిక : 215 | జూన్ 1, 2024 | వెల : రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI



# వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద....

# ప్రధాని మోదీ ధ్యానం

కన్యాకుమారి: ప్రధాని నరేంద్ర మోదీ కన్యాకుమారిలో ధ్యానం చేస్తున్న తొలి విజువల్స్ తత్వవేత్త-సన్యాసి స్వామి వివేకానంద విగ్రహం ముందు బీజేపీ నాయకుడిని ట్రాన్స్‌లో ఉంచాయి. ప్రధాని మోదీ శనివారం సాయంత్రం వరకు వివేకానంద రాక్ మెమోరియల్‌లో ధ్యానం చేయనున్నారు. 1892లో స్వామి వివేకానంద భారతదేశ భవిష్యత్తు గురించి స్పష్టమైన దర్శనం కోసం ధ్యానం చేసిన ప్రదేశమైన ధ్యాన మండపం వద్ద ప్రధాన మంత్రి ధ్యానం చేస్తున్నారు. ఇది హిందూ మహాసముద్రం, బంగాళాఖాతం మరియు అరేబియా సముద్రం కలిసే ప్రదేశం మరియు కన్యాకుమారి ఎంపిక జాతీయ ఐక్యత సందేశాన్ని ఇస్తుందని బిజెపి నాయకులు అన్నారు. స్మారక చిహ్నం వద్ద ధ్యానం చేస్తున్న నాయకుడి చిత్రాలను పార్టీ ఈరోజు విడుదల చేసింది. ఒక ప్రత్యేక వీడియో కూడా షేర్ చేయబడింది. సూర్యునికి ప్రార్థనలు చేసే ఆచారమైన 'సూర్య అర్ఘ్య'ను కూడా ప్రధాని మోదీ నిర్వహించారు. 'సూర్యోదయం, సూర్య అర్ఘ్య, ఆధ్యాత్మికత,' అనే చిన్న వీడియో క్లిప్, BJP తన 'X' హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది, ప్రధానమంత్రి ఒక సాంప్రదాయ బీకర్ లాంటి చిన్న పాత్రలో నుండి కొంచెం నీటిని సముద్రంలో నైవేద్యంగా (అర్ఘ్య) పోయడం మరియు ప్రార్థించడం చూపిస్తుంది. అతని ప్రార్థన పూసలు (జప మాల) ఉపయోగించి మూడోసారి గెలుపొందాలనే లక్ష్యంతో ప్రధాని గురువారం సాయంత్రం కన్యాకుమారి చేరుకున్నారు మరియు జూన్ 1న ఢిల్లీకి బయలుదేరవచ్చు. మారథాన్ లోక్‌సభ ఎన్నికలు ఏడు దశలుగా సాగుతాయి, జూన్ 1న ముగుస్తాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. 2019 లోక్‌సభ ఎన్నికల ఫలితాలకు ముందు, ప్రధాని మోదీ ఉత్తరాఖండ్‌లో ఇదే విధమైన ఆధ్యాత్మిక యాత్రను ప్రారంభించారు. ఆ సమయంలో, అతను కేదార్‌నాథ్ సమీపంలోని పవిత్ర గుహలో ధ్యానం చేస్తున్న ఫోటో కూడా తీయబడింది.

**సూర్యునికి ప్రధాని మోడీ అర్ఘ్యం**

ప్రధాని నరేంద్ర మోడీ తన ధ్యాన ప్రక్రియలో భాగంగా వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద శుక్రవారం సూర్యోదయం సమయంలో 'సూర్యునికి అర్ఘ్యం' ఇచ్చారు. ప్రత్యక్ష దైవమైన సూర్యునికి అర్చనల్లో భాగంగా 'సూర్యునికి అర్ఘ్యం' ఇచ్చి, ముకుళిత హస్తాలతో ప్రార్థన చేశారు. 'సూర్యోదయం, సూర్యునికి అర్ఘ్యం, ఆధ్యాత్మికత' పేరిట బిజెపి తన 'ఎక్స్' వేదికలో పోస్ట్ చేసిన సంక్షిప్త వీడియో క్లిప్‌లో ప్రధాని సూర్యునికి అర్ఘ్యం విడవడం, జపమాలతో ప్రార్థన చేయడం కనిపించింది. కాషాయ చొక్కా, శాలువా, ధోవతి ధరించిన ప్రధాని మోడీ ధ్యాన మండపంలో ధ్యానంలో నిమగ్నమైన ఫోటోలను కూడా బిజెపి పోస్ట్ చేసింది. ఆయన జపమాలతో మండపంలో ప్రదక్షిణం కూడా చేశారు.





## సజ్జలపై క్రిమినల్ కేసు నమోదు

అమరావతి: వైసిపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డిపై క్రిమినల్ కేసు నమోదైంది. కౌంటింగ్ ఏజెంట్ల సమావేశంలో ఆయన చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ సీరియస్ అయి కేసు నమోదు చేయాలని ఆదేశించింది. కౌంటింగ్ ఏజెంట్లను రెచ్చగొట్టే విధంగా మాట్లాడారంటూ టిడిపి నేతలు దేవినేని ఉమ, గూడపాటి లక్ష్మీనారాయణ తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సజ్జల రామకృష్ణారెడ్డి పై 153, 505, 125 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రూల్ ప్రకారం కాకుండా ప్రత్యర్థి పార్టీ ఏజెంట్లకు అడ్డంపడే విధంగా వ్యవహరించాలని సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన కామెంట్స్ పై ఈ కేసు నమోదైంది. రూల్ ప్రకారం పోవడానికి ప్రయత్నించవద్దని కూడా ఆయన అన్నారని టిడిపి నేతలు ఫిర్యాదు చేశారు.

# జయజయహేకు జై

హైదరాబాద్ :'జయ జయహే తెలంగాణ' గేయాన్ని ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర గీతంగా ఆమోదించిన ట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రకటించారు. రాష్ట్రం ఆవిర్భవించి ఈ ఏడాది జూన్ 2వ తేదీ నాటికి పదేళ్లు పూర్తవుతున్న సందర్భంగా దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా ని ర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అదే వేడుకల సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని జాతికి అం కితం చేస్తామని ఆయన చెప్పారు. ఉద్యమ కాలంలో అందరినీ ఉర్రూతలూగించిన తెలంగాణ ఖ్యాతిని చాటిన ఈ గీతాన్ని భవిష్యత్‌లో తరతరాలు పాడుకునేలా, అందరి ఆమోదం తో రాష్ట్ర గీతంగా ఆమోదించినట్లు సిఎం తెలిపారు. తెలంగాణ కవి, రచయిత అందెశ్రీ ఇరవై ఏళ్ల క్రి తం రాసిన ఈ గీతాన్ని యధాతథంగా ఆమోదించినట్లు ఆయన ప్రకటించారు. ఆస్కార్ అవార్డు గ్రహీత కీరవాణి సం గీతంతో పాటు స్వరాలు కూర్చారు.




## కెసిఆర్‌కు ప్రభుత్వం నుంచి అందిన ఆహ్వానం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ మేరకు, సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో నందినగర్‌లోని కేసీఆర్ ఇంటికి ప్రభుత్వ ప్రతినిధులు వేణుగోపాల్, అర్విందర్ సింగ్ వెళ్లారు. ఆవిర్భావ వేడుకలకు ఆయనను ఆహ్వానించిన అనంతరం కేసీఆర్ నివాసం బయట వారు మీడియాతో మాట్లాడుతూ ఆహ్వాన పత్రికతో పాటు కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి రాసిన లేఖను కూడా అందించినట్లు చెప్పారు. ఉద్యమంలో కేసీఆర్ పాత్ర ఉందని అందుకే ఆహ్వానించినట్లు చెప్పారు. ఆహ్వానం పట్ల కేసీఆర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో ఉద్యమనేతగా ఆయనను ఆహ్వానించామన్నారు. ఈ వేడుకలలో కేసీఆర్ భాగస్వాములు అవుతారని భావిస్తున్నట్లు చెప్పారు. కాగా, విపక్షనేతగా, ఉద్యమ భాగస్వామిగా కేసీఆర్‌ను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.



## బిభవ్ కుమార్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతిమాలివాల్ పై దాడి కేసులో కోర్టు.. ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ పీఏ బిభవ్‌కుమార్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. మూడు రోజుల పోలీస్ కస్టడీ ఇవాల్టితో ముగియడంతో పోలీసులు బిభవ్‌ను మళ్లీ ఢిల్లీలోని తీస్ హజారీ కోర్టులో హాజరుపర్చారు. బిభవ్‌కుమార్ నుంచి కేసుకు సంబంధించి మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉందని, కాబట్టి అతనికి మరో రెండు వారాల జ్యుడీషియల్ కస్టడీ విధించాలని పోలీసులు కోరారు. దాంతో కోర్టు అతనికి 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కాగా, ఇటీవల ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను కలిసేందుకు ఆయన నివాసానికి వెళ్లిన సమయంలో ఆయన పీఏ బిభవ్‌కుమార్ తనపై దాడికి పాల్పడ్డాడని ఆప్ ఎంపీ స్వాతిమాలివాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు బిభవ్‌ను ఈ నెల 18న అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టులో హాజరుపర్చగా ముందుగా ఐదు రోజుల పోలీస్ కస్టడీ, తర్వాత నాలుగు రోజుల జ్యుడీషియల్ కస్టడీ, అనంతరం మళ్లీ మూడు రోజుల పోలీస్ కస్టడీ విధించింది. ఆ మూడు రోజుల పోలీస్ కస్టడీ కూడా ఇవాల్టితో ముగియడంతో మళ్లీ కోర్టులో హాజరుపర్చగా.. 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ వేసింది.

## 2న లొంగిపోతున్నా...

న్యూఢిల్లీ: ఆదివారం (2న) తాను లొంగిపోతున్నానని ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ శుక్రవారం వెల్లడించారు. జైలులో తనను మరింతగా వేధించినా తాను తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో ప్రచారం నిమిత్తం ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్‌కు సుప్రీం కోర్టు జూన్ 1 వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన విషయం విదితమే. జైలులో నుంచి బెయిల్‌పై విడుదల అయిన అనంతరం ఆయన ఉత్తర ప్రదేశ్, పంజాబ్, ఢిల్లీ, మహారాష్ట్రలలో ప్రచారం చేశారు.



కేజ్రీవాల్ వీడియో ద్వారా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, 'నేను జూన్ 2న లొంగిపోవలసి ఉంది. ఈ దఫా ఎంత కాలం జైలులో ఉంటానో నాకు తెలియదు. నియంతృత్వం నుంచి ఈ దేశాన్ని కాపాడేందుకు జైలుకు వెళుతున్నాను. అందుకు గర్విస్తున్నాను' అని చెప్పారు. 'వారు నా ఆరోగ్యాన్ని దెబ్బ తీయాలని చూశారు. నేను జైలులో ఉండగా నా మందులు ఆపేశారు. అరెస్టు అయిన తరువాత ఆరు కిలోలు బరువు తగ్గాను. అరెస్టు అయినప్పుడు నా బరువు 70 కిలోలు. జైలులో నుంచి బయటకు వచ్చిన తరువాత నేను బరువు పెరగలేదు' అని కేజ్రీవాల్ తెలిపారు. వైద్యులు పలు పరీక్షలు సూచించారని, 'అంతర్గతంగా ఉన్న ఏదో ఆరోగ్య స్థితికి ఇది సూచిక కావచ్చునని వారు భావించారు' అని ఆయన చెప్పారు. తీహార్ జైలులో లొంగిపోవడానికి ఆదివారం తెల్లవారు జామున 3 గంటలకు తన నివాసం నుంచి బయలుదేరతానని కేజ్రీవాల్ తెలియజేశారు. 'వారు నన్ను మరింతగా వేధించే యత్నం చేయవచ్చు. కాని నేను తగ్గబోను. జైలుకు తిరిగి వెళ్లిన తరువాత మీ (జనం) గురించే నా ఆందోళన అంతా మీకు సేవలు ఆగవని భరోసా ఇస్తున్నాను.

## ప్రజ్వల్ రేవణ్ణ అరెస్టు

బెంగళూరు: పలువురు మహిళలపై లైంగిక దాడి చేసినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న జెడిఎస్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణను బెంగళూరు పోలీసులు గురువారం అర్ధరాత్రి అరెస్టు చేశారు. జర్మనీ నుంచి బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోగానే ప్రజ్వల్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. భారీ భద్రత మధ్య అతడిని విచారణ నిమిత్తం సిఐడి కార్యాలయానికి తరలించారు. లోక్ సభ ఎన్నికలలో హాసన్ పార్లమెంటు నియోజకవర్గం నుంచి ఎంపిగా ఆయన పోటీ చేశారు. ప్రజ్వల్ పలువురు మహిళలపై లైంగిక దాడి చేసినట్లు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన దేశం వదిలిపారిపోయిన విషయం తెలిసిందే. ప్రజ్వల్ రేవణ్ణపై లుకవుట్, బ్లూ కార్నర్ నోటీసులు జారీచేసినట్లు కర్నాటక ప్రభుత్వం వెల్లడించింది. భారత్‌కు తిరిగి తీసుకురావడానికి ఇంటర్‌పోల్ సాయం తీసుకుంటామని పేర్కొంది. లుకవుట్ నోటీసు గురించి పోర్టులు, విమానాశ్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేసింది. మరో బాధితురాలు కూడా ముందుకు వచ్చి ప్రజ్వల్‌కు వ్యతిరేకంగా ఫిర్యాదు చేసినట్లు హోం మంత్రి వెల్లడించారు. బాధితురాలి వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారని, ఈలోగా మరో బాధితురాలు కూడా ప్రజ్వల్‌కు



వ్యతిరేకంగా ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. ఆమె గురించి వివరాలు వెల్లడించలేనని హోంమంత్రి చెప్పిన విషయం తెలిసిందే.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి సర్వసన్నద్ధత




హైదరాబాద్: తెలంగాణ పదో ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. జూన్ 2న జరిగే ఈ ఆవిర్భావ దినోత్సవంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు. గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్మారకం వద్ద ఉదయం 9.30 కు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పూలతో శ్రద్ధాంజలి ఘటించనున్నారు. సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో ఉదయం 10 గంటలకు ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేయనున్నారు. రాష్ట్ర పోలీసు దళాల గౌరవ వందనాన్ని కూడా స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర గీతాన్ని కూడా ఆవిష్కరించనున్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ తర్వాత పోలీసు అధికారులకు అవార్డులు అందించనున్నారు. సాయంత్రం ట్యాంక్ బండ్ వద్ద హ్యాండ్లూమ్, ప్రత్యేక ఉత్పత్తుల స్టాల్స్, ఫుడ్ కోర్ట్స్, తెలంగాణ వంటకాలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి.

# సంపాదకీయం

శనివారం, జూన్ 1, 2024

## ప్రాణాలు మింగేస్తున్న పొగాకు

పొగాకు ఉత్పత్తుల ప్యాకెట్ల మీద ఎరుపు రంగుతో పెద్ద అక్షరాల్లో 'పొగ త్రాగడం ఆరోగ్యానికి హానికరం' అనే హెచ్చరిక ముద్రించబడి ఉంటుంది. మన అనుమతితోనే నెమ్మదిగా నెమ్మదిగా మనకు దురలవాటుగా మారి కొద్ది కొద్దిగా ప్రాణాలను లాగేసే పొగాకు ఉత్పత్తుల దుష్ప్రభావం పలు వ్యాధులకు కారణమై చివరకు మరణమే శరణ్యం అవుతుంది. అన్నీ తెలిసిన నవ మానవుడు చావు నోట్లో తల పెట్టడం విచారకరం. పొగాకు దురలవాటుతో ప్రపంచవ్యాప్తంగా సాలీన 8 మిలియన్ల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ప్రతి ఏటా పరోక్షంగా 'సెకండ్ హాండ్ స్మోకింగ్' వల్ల ఒక మిలియన్ అమాయకులు చనిపోయడం జరుగుతున్నది. డబ్ల్యూహెచ్ఓ వివరాల ప్రకారం 20వ శతాబ్దంలో 100 మిలియన్ల మరణాలు పొగాకు కారణంగా జరిగాయని తేలింది. ప్రపంచ కాన్సర్ మరణాల్లో 25 శాతం పొగాకు వాడకంతోనే జరుగుతున్నాయి. ఈ ప్రాణాంతక దురలవాట్లకు బానిసలైన జనం కరోనా వలలో పడి, అనారోగ్య అగ్నికి ఆజ్యం పోసినట్లు, అతి ప్రమాదకర స్థితికి వెళ్లడం విచారకరమని వైద్యులు సూచిస్తున్నారు. పొగ తాగడంతో నేరుగా ఊపిరితిత్తులు బలహీణపడి, కోవిడ్-19 సోకిన వారిలో ఊపిరి అందక క్షణాల్లో కన్ను మూయడం చూసాం. పొగాకు ఉత్పత్తుల్లో సిగరెట్, బీడి, చుట్ట, జర్దా, పొగాకు నమలడం, హీటెడ్ టొబాకో ప్రాడక్ట్స్, ముక్కు పొడి (నశం), టొబాకో క్రీమ్, పొగరాని పొగాకు, డోఖ, హుక్క, క్రెటెక్, రోలీస్, టొబాకో పైప్ లాంటివి అనేకం వస్తాయి. వీటిలో సిగరెట్, బీడీల దురలవాటు ఉన్న వారికి ప్రమాదం అధికంగా కనిపిస్తుంది. కరోనా కల్లోల సమయంలోనైన పొగాకు వాడకాన్ని త్యజించి, పోషకాహారం తింటూ, వ్యాధినిరోధకశక్తిని పెంచుకోవాలని సూచించడం అనుభవించాం. పొగాకు అలవాటును త్యజించడం కొంత కష్టమే అయినా పట్టుదలతో క్రమ క్రమంగా పొగాకుకు దూరం కావాలనే అవగాహన కల్పించుటకు ప్రతి ఏటా 31 మే రోజున 'ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం' పాటించుట జరుగుతున్నది. ఈ వేదికగా సామాన్య ప్రజలకు, విద్యార్థినీవిద్యార్థులకు పొగాకు దురలవాటు పట్ల అవగాహన కల్పించడంతో పాటు 'పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ' చేయించాలి. 1987లో ఐరాస, డబ్ల్యూహెచ్ఓలు సంయుక్తంగా 31 మే 1988 నుంచి ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం నిర్వహించాలని తీర్మానించారు. ఈ ఏడాది ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం-2024 నినాదంగా 'బాలల్ని పొగాకు పరిశ్రమల నుంచి రక్షిద్దాం' అనే అంశాన్ని తీసుకున్నారు. పొగాకు వాడకాన్ని మానేసిన ఉత్తముల్లో హార్ట్ రేట్ తగ్గుతూ, రక్తంలో కార్బన్ మోనాక్సైడ్ స్థాయి పడిపోతూ, రక్త ప్రసరణ పెరిగి ఊపిరితిత్తులు చురుకుగా పని చేస్తాయి. దీనితో దగ్గు, శ్వాస ఇబ్బందులు తొలగి పోతాయి. పొగాకు వినియోగానికి సెలవు పలికితే గుండె జబ్బులు, స్ట్రోక్‌లు, లంగ్ కాన్సర్ అవకాశాలు తగ్గుతాయి. పొగాకు అలవాటుతో దంత సమస్యలు, చర్మం ముడతలు, దుర్వాసనలు, సొరియాసిస్, చర్మం/పెదవులపై మచ్చలు, కంటి జబ్బులు, వినికిడి లోపం, మానసిక క్షీణత, అల్జీమర్స్ వ్యాధి, మహిళల్లో రుతుస్రావ సమస్యలు, శరీర కణజాలానికి ఆక్సీజన్ కొరత, జీర్ణనాళ సమస్యలు, ఎముకల బలహీనత, వ్యాధి నిరోధకశక్తి తగ్గడం లాంటి రోగ లక్షణాలు కనిపిస్తాయి. పురుషుల్లో పొగాకు అలవాటుతో సంతానం కలగడం కష్టం కావచ్చు. స్త్రీలలో పొగాకు అలవాటుతో సంతానలేమి జరుగుతుంది. పొగాకు దురవాటుకు లోనైన వారిలో 50 శాతం మందిలో జీవితకాలం తగ్గుతుంది. పొగాకును నోట్లో పెట్టుకుని నమిలే దురలవాటు ఉన్న వారిలో నోటి కాన్సర్, దంతాలు బలహీనపడడం, దంతాలు రంగు మారడం, చిగురు జబ్బులు, పెదవుల మచ్చలు మరియు తెల్ల మచ్చలు కనిపిస్తాయి. పొగాకు వాడకం పెరిగిన కొద్దీ దేశ పేదరికం కూడా పెరుగుతుంది.


తెలంగాణ రాష్ట్రంలో
www.telanganakeratam.net
తెలంగాణ కెరటం
TELANGANA KERATAM
తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు విలేకరులు కావలెను
రాష్ట్రంలో జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫోటోగ్రాఫర్లు, జిల్లా క్రైమ్ రిపోర్టర్లు, నియోజకవర్గం ఆర్.సి ఇంఛార్జీలు, మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అక్రమాలను బయటకు తీయాలనుకుంటున్నారా అయితే తెలంగాణ కెరటం యాజమాన్యంతో చేతులు కలపండి మేము మీ వెంట ఉంటాం.
అర్హత నిజం నిర్భయంగా రాయగలిగే సత్తా ఉండాలి అదే మీ అర్హత.
సంప్రదించండి : 97033 50663


# నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

- జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు



విర్దండి, జన్గావ్ లో రైతులకు అవగాహన...



జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు

**తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : మే 31**

కౌటాల : విత్తనాల దుకాణంలో సీడ్స్ ప్యాకెట్లను పరిశీలిస్తున్న డీఏఓ.వానాకాలం సాగు కోసం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ఎరువుల దుకాణాల యజమానులకు సూచించారు. కౌటాల మండల పరిధిలోని పలు ఎరువులు, విత్తన దుకాణాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. పురుగు మందులు, రికార్డులు, విత్తనాల నిల్వలను పరిశీలించారు. కాలం చెల్లిన పురుగుమందులు, నాణ్యతలేని విత్తనాలను రైతులకు విక్రయించొద్దన్నారు. కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగు మందులను దుకాణంలో ఉంచుకోవద్దని హెచ్చరించారు. ప్రభుత్వం సూచించిన విత్తనాలు, ఎరువులనే రైతులకు విక్రయించాలని చెప్పారు. రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిల్వ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని డీలర్లను అదేశించారు. ఏఓ రాజేష్ మాట్లాడుతూ ఎవరైనా నకిలి విత్తనాలు అమ్మిన, అధిక ధరకు విక్రయించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. డీలర్లందరూ రైతుకు బిల్లు ఇవ్వాలని, రైతు కోరిన విత్తనాలను మాత్రమే ఇవ్వాలన్నారు. రైతులకు అవసరం లేని విత్తనాలను ఇవ్వొద్దని, బిల్లులు లేకుండా విడిగా విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**నకిలీ విత్తనాల నుండి జాగ్రత్త...**

కౌటాల : విత్తనాల కొనుగోలుపై రైతులకు గురువారం మండల వ్యవసాయ విస్తరణ అధికారులు చౌదరి అంజన్న, కల్పన అవగాహన కల్పించారు. మండలంలోని విర్ధండి, తమ్మిడి హెట్టి ( జన్గావ్ ) గ్రామలలో రైతులకు విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి పంటలకు విత్తనాలే మూలమని మంచి విత్తనాల ఎంపిక చేసుకోవాలని, లూజు విత్తనాలు కొనుగోలు చేయకూడదని సూచించారు. మార్కెట్లో ఉన్న హైబ్రిడ్ పత్తి విత్తనాలు ఒకే రకమైన దిగుబడినిస్తాయన్నారు.

# కామారెడ్డి మునిసిపల్ వైస్ చైర్ పర్సన్ గా ఉర్దొండ వనిత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 31:**

గత నెల 15 న వైస్ చైర్ పర్సన్ ఇందుప్రియ చైర్ పర్సన్ గా ఎన్నికైన నేపథ్యంలో ఖాళీ అయిన వైస్ చైర్ పర్సన్ పోస్టుకు ఎన్నికలు నిర్వహించుటకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ ఖరారు చేయగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆథరైజ్డ్ అధికారికి ఆర్డీఓ రంగనాథ్ ను నియమించింది. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఆర్.డి.ఓ. రంగనాథ్ రావు అధ్యక్షతన నూతన వైస్ చైర్ పర్సన్ కొరకు జరిగిన మునిసిపల్ ప్రత్యేక సమావేశంలో 10 వ వార్డుకు చెందిన ఉర్దొండ వనిత ఏకగ్రీవంగా ఎన్నికైందని ఆర్.డి.ఓ. ప్రకటించారు. కామారెడ్డి పట్టణంలో 49 మునిసిపల్ వార్డులు, ఒక ఎక్స్-అఫిషియో సభ్యులైన ఎమ్మెల్యే తో కలిపి మొత్తం 50 మంది సభ్యులకు గాను కోరం కు 26 మంది సభ్యులు కావలసి ఉండగా 30 మంది కౌన్సిలర్లు హాజరయ్యారని ఆయన తెలిపారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ నుండి సీల్డ్ కవర్ లో ఉర్దొండ వనిత పేరు వచ్చిందని, వైస్ ఛైర్పర్సన్ పోటీకి ఎవరు లేనందున ఉర్దొండ వనిత ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటిస్తూ డిక్లరేషన్ ఇచ్చిన అనంతరం ప్రమాణం చేయించారు. వనిత దైవం మీద ప్రమాణం చేస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ సుజాత, మునిసిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# వానకాల పంటకు సంబంధించిన విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు : జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్




**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 31:**

వానాకాలం పంటసాగుకు సంబంధించి అవసరమైన పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ఎక్కడా విత్తనాల కొరత లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శుక్రవారం బిక్నూర్ మండలం లోని విత్తన పంపిణి కేంద్రాలను, పెస్టిసైడ్స్ దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మితో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా పిఏసిసిఎస్ లోని దయించ స్టాక్ పాయింట్, రైతువేదిక లో పర్మిట్ ఇష్యూ , బిల్ జనరేషన్ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు 60 శాతం సబ్సిడీపై జీలుగ (పచ్చిరొట్ట) విత్తనాలు పంపిణి చేస్తున్నామన్నారు. జిల్లా రైతాంగం అవసరాలకు సరిపడా జీలుగ విత్తనాలను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతుల నుంచి వచ్చే డిమాండ్ కు అనుగుణంగా ఆయా మండలాలకు జీలుగ విత్తనాలను కేటాయిస్తున్నామన్నారు. జీలుగ విత్తనాల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావలసిన అవసరం లేదని అన్నారు. అనంతరం బిక్నూర్ లోని లక్ష్మి సీడ్స్, మహాన్వి సీడ్స్ దుకాణాలను తనిఖీ చేశారు. పత్తి , వరి విత్తనాలు స్టాక్ ఎంతవచ్చింది, ఎలా పంపిణి చేస్తున్నారు, రైతువారీగా, విత్తన రకం వారీగా రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. నకిలీ, నాసిరకం విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాల పట్ల వ్యవసాయాధికారులు రైతులకు అవహగాహన కలిగించాలని, రైతులు కూడా నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తప్పక బిల్లు తీసుకోవాలన్నారు.

# ఆంజనేయ స్వామికి పంచామృతాల అభిషేకం

**తెలంగాణ కెరటం, మే 31, మందమర్రి**

మందమర్రి పట్టణంలోని పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయం ప్రధాన అర్చకులు కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పంచామృతాల అభిషేకం శుక్రవారం ఘనంగా నిర్వహించామన్నారు.దీనికి ఆలయ అర్చకులు వేద పండితుల హాజరై వేదమంత్రాలతో ఈ అభిషేకాన్ని పూర్తి చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమంతుడు రుద్రాంశానికి చెందినవాడు శివుని చిన్న రూపం వాయువు జన్మించిన వాడని అన్నారు. ప్రాణ శక్తి అంజనా దేవి చాలా శక్తివంతురాలు, పరాక్రమవంతురాలు, పరమానందభరితం శ్రీరాముని యొక్క ఉత్తమ భక్తురాలని సూచించారు.ఆంజనేయ స్వామి అభిషేకానికి సుదూర ప్రాంతాలు చుట్టుపక్కల నుండి భక్తులు విచ్చేసి ఈ అభిషేక కార్యక్రమాన్ని తిలకించి ఆ స్వామి యొక్క ఆశీర్వాదాలు తీసుకున్నారని చెప్పారు.శనివారం ఆంజనేయస్వామి పుట్టిన దినాన్ని పురస్కరించుకొని ఉదయమే పూజలు నిర్వహించడం జరుగుతుందని ఈ పూజలకు కుటుంబ సమేతంగా అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకోవాలని హనుమాన్ దీక్ష తీసుకున్న వారు వారి కుటుంబ సభ్యులతో హాజరై ఈ పూజా నిర్వహించినచో మీరు వేసుకున్న మాలకు పరమార్థం లభిస్తుందని కావున తప్పకుండా ఈ పూజలో పాల్గొని ఆ స్వామి యొక్క కృపకు పాత్రులు కావాలని కోరుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ డాక్టర్ బాలస్వామి



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 31:**

మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (జూన్ 01వ తేది నుండి 30 వ తేదీ వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్పీ డాక్టర్.బాలస్వామి తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలోప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు.అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు.కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపారు.

# హ్యాండ్ బాల్ వేసవి శిక్షణ శిబిరం క్రీడాకారులకు క్రీడా దుస్తుల వితరణ



**తెలంగాణ కెరటం మే 31 దర్మపురి నియ్మెజక వర్గ ప్రథినిది**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెగ్యాం లో జరిగుతున్నటువంటి హ్యాండ్ బాల్ వేసవి శిక్షణ శిబిరం లో బాగంగా 50 మంది క్రీడాకారులకు సంజీవని హాస్పిటల్స్ ధర్మారం నిర్వాహకులు డాక్టర్ ప్రశాంత్ క్రీడా దుస్తులు పంపిణీ చేశారుడాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతి రోజూ ఒక గంట వ్యాయామం చేయడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చు మరియు శారీరక దృఢత్వం మానసిక స్థితి మెరుగుపడుతుందని సూచనలు ఇచ్చారు పాఠశాల, ప్రధానోపాధ్యాయులు బి ప్రభాకర్ మాట్లాడుతూ నెల రోజులుగా జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో క్రీడాకారులు చురుకుగా పాల్గొన్నారు చదువుతోపాటు ఆటల్లో రాణిస్తున్న విద్యార్థులను అభినందించారు. పిల్లలకు క్రీడ దుస్తులు అందించిన సంజీవని హాస్పిటల్ నిర్వాహకులను శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు అలాగే సెలవుల్లో విద్యార్థులు చెడు మార్గంలో పోకుండా ఉండటానికి పాఠశాలలో హ్యాండ్ బాల్ శిక్షణ నిర్వహించిన పి ఈ టి అశోక్ అభినందించారు, ఈ కార్యక్రమంలో సంజీవని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ హాఫిజ్ కుమారస్వామి,%డ% తల్లిదండ్రులు, క్రీడాకారులు పాల్గొన్నారు,

# బ్యాటరీ ట్రై సైకిళ్ళ రిపేరింగ్ పై శశిక్షణ కేంద్రానికి దరఖాస్తులు చేసుకోవడానికి ఆహ్వానిస్తున్నాం

**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 31:**



ఇచ్చుటకు మెకానిక్ రిపేరింగ్ లో అనుభవం గల దివ్యాంగుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా మహిళా శిశు, దివ్యాంగుల సంక్షేమాధికారి బావయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఇద్దరు దివ్యాంగులకు శిక్షణ ఇవ్వడంతో పాటు వికలాంగుల ఆర్థిక పునరావాస పథకం క్రింద ఋణం అందిస్తామని ఆయన తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగులు జూన్ 3 న సాయంత్రం లోగా కలెక్టరేట్ లోని 31 గదిలో గల జిల్లా సంక్షేమాధికారి కార్యాలయంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, వివరాలకు కార్యాలయ పనివేళల్లో అధికారులను సంప్రదించవచ్చని బావయ్య తెలిపారు.

# జూన్ 7న జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 31:

జిల్లా పరిషద్ సాధారణ సర్వ సభ్య సమావేశం జూన్ 7 న ఉదయం పదిన్నర గంటలకు కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరం నందు జెడ్పి అధ్యక్షురాలు దఫెదార్ శోభ రాజు అద్యక్షతన జరుగుతుందని జెడ్పి ముఖ్య కార్యనిర్వాహనాధికారి చందర్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు, అధికారులు సకాలంలో సమావేశానికి హాజరు కావలసినదిగా ఆయన కోరారు. సభలో సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చే రీతిలో అధికారులు సమగ్ర వివరాలతో సమావేశానికి రావాలని విజ్ఞప్తి చేశారు.

# బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

**- బడి బాట కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారులు పంచాయతీ కార్యదర్శులు భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి - ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పగడ్బందీగా చర్యలు**

**- ప్రతి విద్యార్థి బడి బయట ఉండదు బడిబాట పట్టాలి**

**- కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన**




**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 31:**
విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తుంది.పంచాయతీ సెక్రటరీలు, మండల అభివృద్ధి అధికారులు ప్రభుత్వ పాఠశాలలోనే విద్యాభ్యాసం చేసి ఉన్నత స్థాయికి చేరుకున్నారు.వచ్చేనెల 03 తేదీ నుండి19 తేదీ వరకు పండగ వాతావరణం లో బడిబాట కార్యక్రమం నిర్వహణ. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బడిబాట కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికిసంబంధిత శాఖల సమన్వయం చాలా అవసరం అని జిల్లా కలెక్టర్ రాహుల్రాజ్ పేర్కొన్నారు.శుక్రవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ హాలులో జిల్లాలోని మండల అభివృద్ధి అధికారులు పంచాయితీ సెక్రటరీలతో బడిబాట కార్యక్రమం పై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి మౌలిక వసతులు కల్పించివిద్యార్థిని విద్యార్థులు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉన్నదని దానికి అనుగుణంగా మనం పని చేయాలని చెప్పారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు వారి వారి గ్రామాల్లో ఉన్న పాఠశాలలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా చేపడుతున్న మౌలిక వసతులను పరిశీలన చేసుకోవాలన్నారు.ప్రతి పాఠశాలకు త్రాగునీరు ఎలక్ట్రిసిటీ పెయింటింగ్ మరుగుదొడ్ల మరమ్మతులు, మైనర్ రిపేర్లు, బాలికల పాఠశాలలో నూతన టాయిలెట్స్ నిర్మించడం జరుగుతుందన్నారు బడిబాట కార్యక్రమంలో ముఖ్యంగా 05 సంవత్సరాల పైబడిన పిల్లలనుపాఠశాలలో జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వీటన్నిటికీ ప్రణాళికల రూపొందించి క్షేత్రస్థాయిలో అమలుపరచాలనిజిల్లా స్థాయి కమిటీ మండల స్థాయి గ్రామస్థాయి కమిటీల ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి బడి బయట ఉండడానికి వీలులేదనిప్రభుత్వ పాఠశాలలో వారిని జాయిన్ చేయించాలని చెప్పారు. అవకాశాలు అందిపుచ్చుకున్న వాళ్ళు ప్రతిభావంతులుగా విద్యాభ్యాసం కొనసాగించి భావి భారత పౌరులుగాసమాజంలో పేరందుతారని వీరందరికీ ప్రోత్సాహం అందించడానికి మనం విశేష కృషి చేయాలని చెప్పారువివో లతో మీటింగ్, హౌస్ టు హౌస్ సర్వే గ్రామ సభలు నిర్వహించడం పాఠశాలల వారీగా ప్రణాళిక రూపొందించడం రోజువారిగాకార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల యొక్క గొప్పదనాన్ని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటింట ప్రచారంలో భాగంగా వివరించి విద్యార్థుల నమోదు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు అవగాహన కార్యక్రమాలు దశలవారీగా అమలు చేయాలన్నారు.బడిబాట ఇంటింట సర్వేలో భాగంగా పదవతరగతి పూర్తి చేసుకున్న పిల్లలపై దృష్టి సారించాలని వెంటనే వారిని ఇంటర్మీడియట్ లో జాయిన్ చేయించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పోటీ ప్రపంచాన్ని తట్టుకునే విధంగా ఉన్నత విద్యను అభ్యసించకపోతే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మిగిలిపోతుందని విద్య యొక్క గొప్పతనాన్ని వివరించాలన్నారు పదవ తరగతి పూర్తి చేయగానే ఆడపిల్లలకు తల్లిదండ్రులు అవగాహన లేక బాల్య వివాహాలు చేస్తారని వీటన్నింటినీ అరికట్టాలనిపంచాయతీ కార్యదర్శులకు సూచించారు.బడి బాటతో పాటు రానున్న వర్షాకాలంలో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో దోమల వలన వచ్చే వ్యాధులు గురించి మలేరియా డెంగ్యూ విష జ్వరాల నుంచి ప్రజలను కాపాడేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో Zp సీఈఓ ఎల్లయ్య,జిల్లా విద్యాధికారి రాధాకిషన్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి,సుదర్శన మూర్తి, ఎం ఈ ఓ లు, పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు జీలుగా అందుబాటులో ఉంది



**తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి మే 31,**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం లో, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం గణేష్ పల్లి లో జీలుగు విత్తనాలు రాయితీ పై లభ్యం అవుతున్నాయని మండల వ్యవసాయ అధికారి టి.నాగేందర్ రెడ్డి తెలియజేసారు.వారు మాట్లాడుతూ జీలుగు వేయడం వల్ల ఎకరానికి 10 టన్నుల పచ్చి రొట్ట లభిస్తుందని,60 కిలోల నత్రజని,15 కిలోల భాస్వరం,50 కిలోల పోటాష్ భూమిలో కలుస్తుందని,జీలుగు వేసుకోవడం వల్ల నేల భౌతిక స్థితి మెరుగుపడి,భూమి గుల్లగా మారి నేలలోనికి నీరు ఇంకే గుణం పెరుగుతుందని అన్నారు.నేలలో సేంద్రియ పదార్థం వేయడం వల్ల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది,జీవ రసాయనిక చర్యల వలన నేల సారం పెరగడమే కాక, నేల సంపూర్ణ ఆరోగ్యాన్ని సంతరించుకుని ఉత్పాదకత సామర్థ్యాన్ని పెంచుకుంటుందని,భూమిలో రసాయన ఎరువులు వేసినప్పుడు వాటి లభ్యత పెరగడానికి హరిత ఎరువులు ఉపయోగపడతాయని,కలుపు మొక్కలు పెరగకుండా నివారించవచ్చని,చౌడు భూముల పునరుద్ధరణకు ఉపయోగపడతాయని తెలియజేసారు.ఎకరానికి 12 నుండి 15 కిలోల విత్తనం అవసరం అని ఈ సందర్భంగా వారు తెలియజేసారు.

# 2024-25 విద్యా సంవత్సరంలో ఇంగ్లీష్ మీడియం నందు ప్రవేశాలకై అర్హులైన షెడ్యూల్డ్ కులాల బాల, బాలికల నుండి దరఖాస్తులు స్వీకరించబడుతుంది

**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 31:**
బెస్ట్ అవైలబుల్ పథకం క్రింద 1వ తరగతి డే స్కాలర్ ఇంగ్లీష్ మీడియం నందు, 5వ తరగతిలో రెసిడెన్షియల్ ఇంగ్లీష్ మీడియం నందు ప్రవేశాలకై అర్హులైన షెడ్యూల్డ్ కులాల బాల, బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారి రజిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతిలో ప్రవేశానికి 1 జూన్ 2018 నుండి 31 మే 2019 మధ్య జన్మించిన వారు అర్హులని ఆమె తెలిపారు. కుటుంబ వార్షికాదాయం పట్టణ ప్రాంతాలలో 2 లక్షలు, గ్రామీణ ప్రాంతాలలో లక్షన్నర ఉండాలన్నారు. జనన తేదీ ధ్రువీకరణ, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను దరఖాస్తు వెంట జతపరచాలని ఆమె తెలిపారు. 5వ తరగతిలో ప్రవేశానికి 4వ తరగతి ప్రోగ్రెస్ కార్డు, బోనఫైడ్ జిరాక్స్ ప్రతులను జతపరచాలని రజిత పేర్కొన్నారు. దరఖాస్తుతో పాటు సంబంధిత ధ్రువపత్రాలు జతపరచి కలెక్టరేట్ లోని తమ కారాయాలయంలో జూన్ 7 న సాయంత్రం 5 గంటలలోగా సమర్పించాలని, ఆ సమయంలో ఒరిజినల్ ధ్రువపత్రాలు తప్పనిసరిగా చూపించాలని అన్నారు. జూన్ 11 న మధ్యాన్నం 2 గంటలకు జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిన ఎంపిక చేయబడునని ఆమె తెలిపారు. దరఖాస్తు ఫారాలను కార్యాలయంలో పొందాలని, వివరాలకు 8328015942 నెంబరు కు సంప్రదించాలని రజిత తెలిపారు.

# విత్తనాలు, ఎరువులు జిల్లాలో రైతులకు ఒక్క ప్రణాళికతో ఉండేలా చూడాలి

**- అందుబాటులో ఎరువులు, విత్తనాలు లేకుంటే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 31:**
పక్కా ప్రణాళికతో సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు,జిల్లాలో అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం టేక్మాల్ మండలం కేంద్రంలో 69.60 క్వింటాళ్ల జిలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారంఈసారి గత సంవత్సరం కంటే పది రోజుల ముందుగానే నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించనున్నాయని అందువల్ల గతం కంటే పది రోజుల ముందుగానే వర్షాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు.రైతులు సాగుకు సమాయత్తం అవుతున్న దృష్యా విత్తనాలు కొరత లేదని సమృద్ధిగా ఉన్నాయన్నారు. ఖరీఫ్ సీజన్ సాగులో జిల్లాలో వరి 3,73,509 ఎకరాలలో పంటలు సాగు అవుతాయిని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని తెలిపారు. దీనిలో ముఖ్యంగా వరిపంట 327113, ప్రత్తి 40619 ఎకరాలు, మొక్కజొన్న 2820 ఎకరాలు, కంది 1125 ఎకరాలు ఇతర పంటలు 1832 ఎకరాలు సాగుకు ప్రణాళికలు వేయడం జరిగిందని అన్నారు.ఈ మేరకు ప్రస్తుతం 32088 ప్యాకెట్ల పత్తి విత్తనాలు డీలర్ల దుకాణాలలో అందుబాటులో ఉన్నావని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రతి డీలర్ లైసెన్స్ రెన్యువల్చేసుకోవాలని, తమ దుకాణంలోని స్టాక్ వివరాలు బోర్డు పై ప్రదర్శించాలని, వాటి వివరాలు ఆన్లైన్ లోఎంట్రీ చేయాలని సూచించారు. గడువు ముగిసిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అమ్మవద్దని పేర్కొన్నారు. ప్రతి అమ్మకానికి సంబంధించి రసీదు రైతులకు అందజేయాలని కలెక్టర్ తెలిపారు.రైతులు కూడా తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని సూచించారు. . నకిలీ విత్తనాలు ఎక్కడైనా విక్రయిస్తున్నట్టు సమాచారం ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని కోరారు. పోలీసులు, వ్యవసాయ అధికారులు, దుకాణాల డీలర్లు కలిసి వీటిని అరికట్టాలని సూచించారు.నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామనిహెచ్చరించారువచ్చిరొట్ట విత్తనాలు నాటుటకు జూన్ రెండవవారం వరకు సమయం ఉన్నదని రైతులు గుర్తించాలన్నారు.పచ్చిరొట్ట పంటలు మెదక్ జిల్లాలో 6400 క్వింటాల్ అవసరం అవుతాయని ప్రణాళిక వేసుకోవడం జరిగిందని.దీనికి గాను ఇప్పటి వరకు 4787 క్వింటాళుపచ్చి రొట్ట విత్తనాలు రైతులకు అందించడంజరిగిందన్నారు.మిగిలిన 1613 క్వింటాళ్ల విత్తనం కూడా వారం రోజులలో రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అందరికీ సరిపడా విత్తనాలను అంద చేయుటకు చర్యలు చేపట్టామని తెలిపారు. రైతులు రై ఎవరు అధైర్య పడవద్దని పచ్చిరొట్ట పంటలు వేసుకోవడానికి ఇంకా సమయం మిగిలి ఉందని భూమిలో సరైన తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలని రైతులకు సూచించారు,పచ్చి రొట్ట విత్తనాలు తీసుకున్న రైతుల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించడం జరిగింది. వచ్చే పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులకు అందిందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సందాలకులు రాంప్రసాద్ మరియు మండల వ్యవసాయ అధికారి స్వప్న మరియు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థిని ఆత్మహత్య

**- షాద్ నగర్ పట్టణం రైతు కాలనీలో విషాదం**

**- ఆర్.ఎం.పి వైద్యులు, కోట మైసమ్మ సేవా సమితి అధ్యక్షులు బుచ్చయ్య ఇంట్లో విషాదం**




**తెలంగాణ కెరటం రంగారెడ్డి జిల్లా షాద్నగర్ ప్రతినిధి (మే 31)**
పరీక్షల్లో ఫెయిల్ కావడంతో వైద్య విద్యార్థిని తన నిండు నూరేళ్ల జీవితం బలిచేసుకుంది. తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చింది. వైద్య విద్యను అభ్యసిస్తున్న కీర్తి అనే విద్యార్థిని తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కీర్తి (24) ఫిజియోథెరపీ నాలుగో సంవత్సరం వైద్య విద్యను అభ్యసిస్తుంది.కీర్తి ఒక సబ్జెక్టులో ఫెయిల్ కావడంతో బలవన్మరణానికి పాల్పడింది. పట్టణంలోని రైతు కాలనీకి చెందిన ఆర్ఎంపి వైద్యుడు,మరియు కోట మైసమ్మ దేవాలయం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బుచ్చయ్య అలియాస్ డాక్టర్ బుచ్చిబాబు కూతురు కీర్తి. కీర్తి. అదేవిధంగా తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. రైతు కాలనీలో చాలాకాలంగా వారు నివసిస్తున్నారు. బుచ్చయ్య సొంత గ్రామం చిలకమర్రి. కీర్తి తన పరీక్షలకు సంబంధించిన ఫలితాలు వచ్చినప్పటి నుండి ఇంట్లో అందరితో బాగానే ఉన్నప్పటికీ కొద్దిసేపటి క్రితం తండ్రి బుచ్చయ్య సొంత పనులపై బయటికి వెళ్ళగా తల్లి హైదరాబాద్ పనుల నిమిత్తం వెళ్లారు. ఈమె సోదరి హైదరాబాద్ లో విద్యను అభ్యసిస్తుండడంతో ఇంట్లో ఎవరూ లేరు. ఏం.. అనుకుందో తెలియదు కానీ కీర్తి తన గదిలో మంచంపై ప్లాస్టిక్ స్టూల్ వేసుకొని ఫ్యాన్ కు ఉరివేసుకుంది. కుటుంబ సభ్యులు వచ్చి చూడగానే కీర్తి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. బుచ్చయ్యకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నప్పటికీ ఇద్దరిని ఉన్నత చదువుల్లో బాగా తీర్చిదిద్దారు. కీర్తి ఆకస్మిక మృత్యువాత పడడంతో విషాదఛాయలు అలముకున్నాయి. కాంగ్రెస్ నాయకులు కట్ట శ్రీనివాస్ గౌడ్, రైతు కాలనీ సంక్షేమ సంఘం నాయకులు విజయకుమార్ గౌడ్, మల్లేష్ గౌడ్ తదితరులు బుచ్చయ్యను ఓదార్చారు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు. ప్రస్తుతం కీర్తి ఆత్మహత్యపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు. ఏఎస్ఐ రామచంద్రయ్య, తదితరులు వివరాలు సేకరిస్తున్నారు..

## విద్యుత్ లోవోల్టేజ్ సమస్య త్వరగా పరిష్కరించాలి

**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 31**



కులకచర్ల మండల కేంద్రంలో కులకచర్ల అంగడి బజార్ ఏరియాలో చాలా కుటుంబాలకు ఒకే ట్రాన్స్ఫారం ఉండడంవల్ల వోల్టేజ్ సమస్య ఏర్పడుతుంది మరొక ట్రాన్స్ఫారం ఏర్పాటు చేస్తే లోవోల్టేజ్ సమస్య తగ్గుతుంది అన్ని రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్ అధికలకు ఎన్నోసార్లు చెప్పడం జరిగింది కానీ లో వోల్టేజ్ సమస్య తీరడం లేదని ఇప్పటికైనా లోవోల్టేజ్ సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని అందులో భాగంగా ఇండ్లలో,టీవీలు ఫ్యాన్లు ఫ్రిడ్జ్ పాడైపోతున్నాయని ఇప్పటికైనా.. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరడం జరిగింది.

## అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 31:**
అమ్మ ఆదర్శ పాఠశాల పనుల తనిఖీల్లో భాగంగా టేక్మాల్ మండలంలోని సాలోజిపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది.ఈ పాఠశాలలో జరుగుతున్న సంప్ నిర్మాణం మరియు ఎలక్ట్రిసిటీ పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. మా ఆదర్శ పాఠశాలలకు రెండో విడత అడ్వాన్సుగాను మరొక 25 శాతం నిధులు విడుదల చేయడం జరిగిందని, ఇప్పటి వరకు మొత్తం 50 శాతం నిధులువిడుదల చేశామని వీటిని వినియోగించుకుని అన్ని పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పనులను జూన్ 5 వ తారీఖు లోగా పూర్తి చేయాలని డి ఈ లను, ఏ ఈ లను ఆదేశించారు. త్వరలో ప్రారంభమయ్యే బడిబాట కార్యక్రమంలో గ్రామంలోని బడి మానివేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా అధికారి ప్రొఫెసర్ రాధా కిషన్, సెక్టోరియల్ ఆఫీసర్ సుదర్శన్ మూర్తి, మండల విద్యాధికారి నీలకంఠం,బుచ్చయ్య నాయక్, డి ఈ పంచాయతీరాజ్ శ్రీనివాస్, ఏ ఈ గోపాల్, పాఠశాలప్రధానోపాధ్యాయురాలు రజిత పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**మేడ్చల్ మల్కాజిగిరి, మే 31 (తెలంగాణ కెరటం)**
కీసర మండలం భోగారం గ్రామం లోని హెూలీ మేరీ కళాశాలలో మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం అసెంబ్లీ సెగ్మెంట్ లైన మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి, ఉప్పల్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను పార్లమెంటు నియోజకవర్గం జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్, కుషాయిగూడ. ఏ సి పి మహేష్ గౌడ్ ,అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి తో కలిసి ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ పూర్తి అయిన ఏర్పాట్లను పరిశీలించారు. అవసరమైన చోట్ల పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ప్రతి కౌంటింగ్ సెంటర్లో సి సి కెమెరా, బారి కేడింగ్, కరెంటు ఇంటర్నెట్, మౌలిక వసతుల ఏర్పాట్లు పూర్తి అయినట్లు తెలిపారు. చిన్న చిన్న పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారి రాజేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమాలపై సమీక్ష సిర్గాపూర్



**తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి మే 31**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సిర్గాపూర్ ఎంపీపీ ఆఫీసులో శుక్రవారం ఎంఈఓ శంకర్ బడిబాట కార్యక్రమం పై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు జూన్ రెండు న.నిర్వహించే బడిబాట కార్యక్రమం ప్రతి పాఠశాలలో విజయవంతం చేయాలని ఎంఈఓ కోరారు. పిల్లలను బడిలో చేర్పించాలని. ఈ మేరకు గ్రామంలో ప్రతి ఒక్కరూ. సహకరించాలన్నారు ఇందులో కంగ్టి.సిర్గాపూర్ తాసిల్దారులు. విష్ణు సాగర్ ఉమా శంకర్ ఎంపీడీవోలు మన్సూర్ సంగ్రామ్. ఐ సి డి ఎస్. ఐకెపి అధికారులు సి అర్ పి లు ఉన్నారు

## తునికి నల్ల పోచమ్మ అమ్మవారి దర్శనం - నిజాంపేట జడ్పీటిసి సభ్యులు బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ పంజాబ్ విజయ్ కుమార్



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 31:**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని తునికి నల్ల పోచమ్మ అమ్మవారిని మెదక్ జిల్లా నిజాంపేట మండలం జెడ్పిటిసి సభ్యుడు, మెదక్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, పంజాబ్ విజయ్ కుమార్ శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి దర్శనం తీసుకున్నారు. దేవాలయ దర్శనానికి బిజెపి సీనియర్ నాయకుడు బానప్ప గారి సుధాకర్ రెడ్డి, నవాత్ రాజేంద్రప్రసాద్, లోకేష్, కల్కి నాగరాజు, రాజు, జనార్ధన్, ఉదయ్ కిరణ్, దయానంద రెడ్డి, సంతోష్ చారి, ఆకుల రాము, చాట్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు -పట్టించుకోని అధికారులు



**తెలంగాణ కెరటం మర్కుక్ మండల ప్రతినిధి మే 31,**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఉన్న వీధిలైట్లు పట్టపగలే వెలుగుతుండడంతో చూసిన ప్రజలు ఆశ్చర్యపోయి,తమ కెమెరాలతో ఫోటోను క్లిక్ మనిపించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ వినియోగం విషయంలో విద్యుత్ ఆదా చేయాలని ఎన్నో కార్యక్రమాల ద్వారా వివరిస్తూ,ప్రజలను చైతన్యపరిచే విధంగా కార్యక్రమాలు చేపట్టిన గాని గ్రామపంచాయతీ అధికారుల పనితీరుపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి వీధిలైట్లు సకాలంలో వెలిగే విధంగా చూడాలని శివార్ వెంకటాపూర్ గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ మరియు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

# మార్క్సిజం తోనే సమసమాజం సాధ్యం

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం డి అబ్బాస్



**తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి మే 31**

మార్క్సిజం తోనే సమాజంలో దోపిడీ పీడన అంతమవుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ అన్నారు. శుక్రవారం రోజున సిపిఎం జనగామ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రంలోని ఐ కన్వెన్షన్ లో రెండు రోజులపాటు జరుగుతున్నాయి. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం స్టేషన్ ఘన్పూర్ మండల కార్యదర్శి మునిగెల రమేష్ ప్రిన్సిపాల్ గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ఎండి అబ్బాస్ హాజరై వర్తమాన రాజకీయాలు జాతీయ అంతర్జాతీయ రాష్ట్ర పరిస్థితులపై బోధించారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ.. కార్మికుల శ్రమ శక్తితో పెట్టుబడుదారులు దోపిడీ చేస్తున్నారని శ్రమకు తగ్గ ఫలితం అందించకుండా కార్మికుల అదనపు శ్రమతో పెట్టుబడిదారులు సంపన్నులుగా ఎదుగుతున్నారని అన్నారు. ఒక పూట కూడా తిండికి నోచుకోని పేదల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని పాలకవర్గాలు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కోట్ల రూపాయల రుణాలను దేశ సంపదను అప్పనంగా దోచి పెడుతున్నారన్నారు. దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతం అవుతుందని ఆర్థిక అసమానతలు లేని దోపిడి రైత సమాజం రావాలంటే సాధ్యమని అన్నారు. ప్రపంచ మానవాళి ఎదుర్కొంటున్న సకల సమస్యలకు పరిష్కారం చూపేది మార్క్సిజమే అన్నారు. రెండో పూట క్లాసు సిపిఎం రాష్ట్ర నాయకులు మూడో శోభన్ నాయక్ శాస్త్రి ఆలోచన సమాజ పరిణామం అనే పాఠాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి రాపర్తి రాజు సింగారపు రమేష్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జోగు ప్రకాష్ సుంచు విజేందర్ పోత్కనూరి ఉపేందర్, కోడెపాక యాకయ్య బోడ నరేందర్ ఎండి షబానా బెల్లంకొండ వెంకటేష్, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ సాధం రమేష్ సారయ్య, గట్ల మల్లారెడ్డి గుండెబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించాలి -జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్

**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 31:**

శుక్రవారం కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశమందిరంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అవతరణ దినోత్సవ వేడుకలను నిరాడంబరంగా నిర్వహించుకోవాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రతి ఒక్కరిని వేడుకల్లో భాగస్వాములను చేయాలన్నారు. గ్రామాలలో సర్పంచుల పదవీకాలం ముగిసినందున ప్రత్యేకాధికారులు పతాకావిష్కరణ చేయాలన్నారు. ప్రజాప్రతినిధులు పాల్గొనే కార్యక్రమాల్లో ఎలాంటి రాజకీయ ప్రసంగాలు లేకుండా చూడాలన్నారు. ఒక్క కలెక్టరేట్ మినహా అంతటా ఉదయం 9 గంటల లోపు పతాకావిష్కరణ జరగాలన్నారు.





కామారెడ్డి పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీ వద్ద ఉదయం 8.30 గంటలకు జిల్లా కలెక్టర్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం సరిగ్గా 9 .00 గంటలకు కలెక్టరేట్ ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ గావిస్తారన్నారు. పిమ్మట పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన అనంతరం ప్రజలనుద్దేశించి కలెక్టర్ ప్రసంగిస్తారని ఆయన చెప్పారు. అమరవీరుల స్థూపం, కలెక్టరేట్ లోని డయాస్ వద్ద అందమైన పూలతో, జూన్ 1,2 తేదీలలో కలెక్టరేట్ ను మూడు రంగుల విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు. అవార్డుల ప్రధానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉండవని స్పష్టం చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున అగ్ని ప్రమాదం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రంగనాథ రావు, డిఎస్పీ యాకుబ్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. మసూర్ అహ్మద్, జిల్లా అధికారులు దయానంద్, వరదారెడ్డి, భాగ్యలక్ష్మి, కోటేశ్వర్లు, రాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

## బాలల స్వీయరక్షణకు కరాటే ఎంతో ఉపయోగకరం





**తెలంగాణ కెరటం : దౌల్తాబాద్/ రాయపోల్ ప్రతినిధి: మే 31**

బాలలకు విద్యతోపాటు స్వీయరక్షణ, శరీర ఎదుగుదలకు మానసికొల్లసానికి క్రీడలు, కరాటే ఎంతో ఉపయోగకరమని రాయపోల్ ఎస్ఐ విక్కుర్తి రఘుపతి, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిన నర్సింలు అన్నారు. శుక్రవారం రాయపోల్ మండల కేంద్రంలో జిల్లా యువజన సంక్షేమ మరియు క్రీడల శాఖ సహకారంతో నిర్వహించిన కరాటే వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యతితులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు క్రీడాకారులకు విద్యార్థులకు చదువుతోపాటు కరాటే ఎంతో ఉపయోగకరమని ముఖ్యంగా బాలబాలికల స్వీయరక్షణకు కరాటే ఎంతో ఉపయోగకరమన్నారు. సమాజంలో బాలికలు, మహిళల పై ఎన్నో అఘాయిత్యలు జరుగుతున్నాయి.వాటి నుంచి రక్షణ పొందడానికి కరాటే ఉపయోగపడుతుందన్నారు. బాలబాలికలు విద్యతో పాటు అన్ని రంగాలలో నైపుణ్యాన్ని కలిగి ఉండాలని ప్రస్తుత సమాజంలో విద్యార్థినులకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి కరాటే శిక్షణ ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. వేసవి శిబిరం కరాటేలో మెళకువలు నేర్చుకొని పరిణితి సాధించి జిల్లా, రాష్ట్ర జాతీయస్థాయిలో మంచిపేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు నరేందర్, పోలీస్ సిబ్బంది దేవ రాజ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజుల్లో జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు పూర్తవుతుంది

## - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 31:**

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు తుది దశలో ఉన్నాయని నాలుగు రోజుల్లో జిల్లాలో అన్నీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు పూర్తి చేసి మిల్లులకు తరలించటం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలియజేశారు. శుక్రవారం టేక్మల్ మండలంలోని ఐకేపీ సాలోజీపల్లి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సీజన్లో సాలోజీపల్లి కొనుగోలు కేంద్రంలో 160 రైతుల నుండి 4812.40 క్వింటళ్ళ ధాన్యం కొనుగోలు చేయటం జరిగినదని ఈ కొనుగోలు కేంద్రం నందు మిగిలి ఉన్న ధాన్యాన్ని రెండు రోజుల్లో కొనుగోలు పూర్తి చేసి మరియు మిల్లులకు తరలింపు పూర్తి చేయాలని నిర్వహకులను ఆదేశించారు. గత యాసంగి సీజన్లో జిల్లాలో శుక్రవారం నాటికి 2,07, 949.720 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయటం జరిగింది. 410 కొనుగోలు కేంద్రాలలో యాభై రెండు (52) కొనుగోలు కేంద్రాలలో మాత్రమే ధాన్యం కొనుగోలు పూర్తి చేసారు. కానీ ప్రస్తుతం జిల్లాలో మొత్తం 410 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు 2,69,794.760 మెట్రిక్ టన్నుల వరిధాన్యం 65791 రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి రూ. 473.48 కోట్లుచెల్లించడం.జరిగిందన్నారు. 318 కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యిందని తెలిపారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు.జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని కూడా త్వరితగతిన కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించాలని జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం నిర్వహకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్చ్ బిషప్ తుమ్మబాల భౌతిక కాయానికి నివాళులు అర్పించిన రాజయ్య



**తెలంగాణ కెరటం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి మే 31**

ఆర్చ్ బిషప్ తుమ్మబాల భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన – తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి డా.రాజయ్య సికింద్రాబాద్ లోని, సెయింట్ మేరీస్ ఆఫ్ బసిలికా చర్చ్ నందు నర్మెట మండలం నర్మెట గ్రామానికి చెందిన ఆర్చ్ బిషప్ క్రీ.శే.తుమ్మ బాల అనారోగ్యంతో మరణించినందున తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య సికింద్రాబాద్ లోని సెయింట్ మేరీస్ ఆఫ్ బసిలికా చర్చ్ ను సందర్శించి, తుమ్మ బాల భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, అంతిమయాత్రలో ఆర్చ్ బిషప్ తుమ్మ బాల శవపేటికను మోస్తూ తుమ్మ బాల తో ఉన్నా ఆత్మీయతను, సత్సంబంధాన్నీ రాజయ్య కుమారులు డా.క్రాంతిరాజ్ , డా.విరాజ్ వివాహాలు తుమ్మ బాల చేతులమీదుగా జరిగాయి అంటూ గుర్తుచేసుకుంటు కన్నీటి పర్యంతమయ్యారు. తదనంతరం తండ్రి తుమ్మ బాల ఆత్మకు శాంతి కలగాలని ఆ ఏసుక్రీస్తు ప్రభువుని వేడుకుంటు, వారికీ తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఫాథర్ తాటికొండ జోసెఫ్, మరియు ఇతర ఫాథర్స్, సిస్టర్స్, అందుబాటులో ఉన్న ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు, తుమ్మ బాల అభిమానులు, భక్తులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు..

## జిల్లాలో 334 కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయినదని : అదనపు కలెక్టర్ చంద్రమోహన



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 31:**

శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మిగిలిన 16 కేంద్రాలలో కూడా ఉన్న కొద్దిపాటి ధాన్యాన్ని మిల్లులకు తరలించే ప్రక్రియ వేగవంతంగా సాగుచున్నదని అన్నారు. తహసిల్దార్లు క్షేత్రస్థాయిలో ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు,మిల్లర్లు, కేంద్రాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన కొనుగోళ్లు పూర్తిచేయాలని కృతనిశ్చయంతో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. కాగా జిల్లాలో ఇప్పటివరకు 54,150 మంది రైతుల నుండి రూ. 687 కోట్ల విలువైన 3,11,592 మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో రూ. 638 కోట్లు జమ చేశామని అన్నారు . 98 శాతం టాబ్ ఎంట్రీ కూడా పూర్తయినదని, ఒకటి రెండు రోజుల్లో మిగతా రైతులకు డబ్బులు వేస్తామని ఆయన తెలిపారు.

## కుషాయిగూడ పోలీస్ స్టేషన్ లో ఎస్సై సీఐ అవినీతి చేపలు ఏసీబీ వలకు చిక్కాయి





**మేడ్చల్ మల్కాజిగిరి, మే 31 (తెలంగాణ కెరటం)**

కుషాయిగూడ పోలీస్ స్టేషన్ సిఐ వీరస్వామి స్టేషన్ ఇన్స్పెక్టర్ షఫీ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఓ భూ వ్యవహారం కేసు విషయంలో కేసు ముగించుట కొరకు మూడు లక్షల రూపాయలు డిమాండ్ చేయడం గమనార్హం. ఏసీబీ డీసీపీ ఆనంద్ కుమార్ వివరాలు వెల్లడించారు. ఓ భూమి వ్యవహార విషయంలో భరత్ రెడ్డి అనే వ్యక్తికి ఎస్ఐ షఫీ లంచం అడిగారని సిఐ కి కూడా వాటా ఉందని మూడు లక్షల ఇవ్వమన్నారు. ఈ సమాచారంతో రైడ్స్ చేసినట్లు ఆనంద్ పేర్కొన్నారు.

## పశువుల సంతాను యధావిధిగా కొనసాగించాలి

### - సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్




**తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి మే 31:**

చేర్యాల పశువుల సంతాను యధావిధిగా కొనసాగించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ కోరారు. శుక్రవారం పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ.. సుమారు 70 ఏళ్ల క్రితం ఏర్పడిన పశువుల అంగడి స్థలాన్ని ఓ మాజీ ఎమ్మెల్యే కబ్జా చేయడంతో చేర్యాల ప్రాంత ప్రజలు, అఖిలపక్షం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి అంగడి సంతా స్థలాన్ని కబ్జా నుండి విడిపించమని గుర్తు చేశారు. ఒకప్పుడు తాలూకా కేంద్రంగా నియోజకవర్గ కేంద్రంగా వెలుగు వెలిగిన చేర్యాల రోజురోజుకు అస్తిత్వాన్ని కోల్పోవడంతో పాటు ప్రతి మంగళవారం నిర్వహించే పశువుల సంతాను కూడా కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వివిధ జిల్లాలు నియోజకవర్గ కేంద్రాలు మండలాల నుండి పశువులను తీసుకొచ్చి క్రయవిక్రయాలు జరుపుతుండేవారని, వర్షాకాలంలో విత్తనాలు వేసే సమయం వస్తున్న క్రమంలో దుక్కులు దున్నడానికి పశువులు దొరకక పోవడంతో రైతులు ఇతర ప్రాంతాలకు వెళ్లి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. తిరిగి చేర్యాల సంతాకు పూర్వవైభవం తీసుకురావడం కోసం యధావిధిగా ప్రతి మంగళవారం పశువుల సంత కొనసాగే విధంగా అధికారులు, చేర్యాల ప్రాంత ప్రజలు ఏకమై సంతను పున: ప్రారంభించాలని ఆయన కోరారు. ఈసమావేశంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల సహాయ కార్యదర్శి బండారి సిద్ధులు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకుడు గూడెపు సుదర్శన్ ఉన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లో ప్రతి ఒక్కరు పాల్గొనాలి మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు

**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతి నిధి (మే 31):.** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం లో ప్రతి ఒక్కరు పాల్గొనాలని నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.
తెలంగాణ నూతన రాష్ట్రంగా ఏర్పడి 2024 నాటికి 10 సంవత్సరాలు పూర్తి కావడంతో 2024 తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లింగాల నందు తేది:02.06.2024 ఆదివారము నాడు ఉదయం 8.45 గంఎలకు మండల కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమము నిర్వహించబడునని.కావున, ఇట్టి తెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ వేడుకల మహోత్సవమునకు అందరు అధ్యక్షులు, ఉపాధ్యక్షులు జెడ్పిటిసిసభ్యులు, ఎం.పి.టి.సిసభ్యులు, కో-ఆప్టెడ్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు అధికారులు, అనాధికారులు, పత్రికావిలేకరులు పుర ప్రముఖులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో ఈకార్యక్రమమునకు సకాలములో హాజరై విజయవంతము చేయగలరని కోరారు.

## ఉపాధి హామీ పనులకు వెళ్లిన కూలీల ట్రాక్టర్ బోల్తా



**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (మే31)** వికారాబాద్ జిల్లా.దౌల్తాబాద్ మండలం దేశయపల్లి గ్రామ పంచాయతీ మామిడి కుంట తండా లో ఉపాధి హామీ పనుల్లో భాగంగా వండు మట్టి కొడుతుండగా అదుపుతప్పి ట్రాక్టర్ బోల్తా ముగ్గురికి తీవ్ర గాయాలు ఒకరికి విషమము వారిని కోస్గి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు.

## మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో పలువురు చేరిక

### - కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామస్తులు చేరికలు





**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 31:** కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం బస్వాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తుడుం స్వామి, మాజీ వార్డ్ సభ్యుడు వంక బిక్షపతి, తుడుం అనిల్, ఇతర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు ను కలిసి ప్రస్తుత రాజకీయ పరిణామాలపై వారు చర్చించడం జరిగింది.

## హెడ్ కానిస్టేబుల్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్



**% తెలంగాణ కెరటం/ మహబూబాబాద్ జిల్లా**
ఈరోజు ఉదయం ఆత్మహత్య చేసుకొని మరణించిన బత్తిని మనోహర్, %ఎజ% - 318 పార్థివ దేహానికి ప్రభుత్వ ఆసుపత్రి లో పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ %భూా %మరణించిన వ్యక్తి చివరి కార్యానికి పోలీస్ వెల్ఫేర్ తరపున ఫ్యూనరల్ చార్జెస్ కింద 20 వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.

# పదవి విరమణ ప్రతి ఉద్యోగికి తప్పనిది

### -ప్రజాసేవలో ఉండే వారికి పదవి విరమణ అనేది తాత్కాలిక విరామం మాత్రమే. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి(మే 31):** .పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పదని రాజకీయ జీవితంలో ప్రజాసేవలో ఉండే ప్రజాప్రతినిధులకు పదవి విరమణ అనేది తాత్కాలిక విరామం మాత్రమే అని ప్రజాసేవ నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల ఎంపీడీవో లక్ష్మణరావు పదవి శుక్రవారం విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవి విరమణ అనేది ప్రతి ఉద్యోగికి తప్పదని అది రాజకీయ జీవితంలో ప్రజాప్రతినిధులకు తాత్కాలిక విరామం మాత్రమే అని ఎంపీడీవో లక్ష్మణరావు పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని వారు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మణరావు దంపతులను శాలువా కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల మండల పార్టీ అధ్యక్షులు కట్టనంత రెడ్డి, ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, జడ్పిటిసి ప్రతాపరెడ్డి, కాంసన్ పల్లి గ్రామ మాజీ తాజా సర్పంచ్ లక్ష్మీనారాయణ, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు,అంకితభావానికి పెట్టింది పేరు గోడవెల్లి సుబ్రహ్మణ్యం (ఏవీఎస్) సుబ్రహ్మణ్యం పదవీ విరమణ కార్యక్రమంలో - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 31:** స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో శుక్రవారం ఏవీఎస్ సుబ్రహ్మణ్యం పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ఉద్యోగంలో చేరి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఓడి పై రాజభవన్ హైదరాబాదులో తన అమూల్యమైన సేవలు సుబ్రహ్మణ్యం అందించారని, ఎంతోమంది ఉన్నతాధికారుల మన్నలు పొందిన వ్యక్తిగా గుర్తింపు పొంది తనకు ఇచ్చిన బాధ్యతను క్రమశిక్షణగా నిర్వర్తించారని అన్నారు. సుబ్రహ్మణ్యం కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూలమాలవేసి శాలువాతో సన్మానం చేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పదవి విరమణ పొందుతున్న సుబ్రహ్మణ్యం దంపతులకు జిల్లా పౌరసంబంధాల అధికారి కే రామచంద్ర రాజు,సిబ్బంది సుబ్రహ్మణ్యం వారి సతీమణి వెంకటేశ్వరి దంపతులకు శాలువా, పూలదండలతో ఘనంగా సత్కరించి ఆయన శేష జీవితం ఆనందంగా గడపాలని అభివర్ణించారు. మెదక్ జిల్లా పౌర సంబంధాల అధికారి రామచందర్ రాజు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ సర్వసాధారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ఓ బాబురావు, పబ్లిసిటీ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్, పవన్ సింగ్,ప్రవీణ్ కుమార్, ఆఫీస్ సబార్డినేట్లు సత్యనారాయణ, భూమయ్య, కృష్ణయ్య ,వారి కుటుంబ సభ్యులు గుణ శేఖర్,జాహ్నవి ,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి లోబడి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 31:** స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల జూన్ 2 న ఉన్నందున శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున సిబ్బంది విధులకు తుచ తప్పకుండా హాజరుకావాలని ,తెలంగాణ అమరవీరులకు నివాళులు అర్పించి అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. స్టేజి ఏర్పాటు, లైటింగ్ ,మైకు ఎన్నికల కోడ్ ఉన్నందున రాజకీయ ఉపన్యాసాలు లేవని చెప్పారు.ఈ కార్యక్రమం ఆర్డీవో పద్మ ఏవో యునాస్,మెదక్ ఆర్డిఓ రమాదేవి, మెదక్ తాహసిల్దార్ శ్రీనివాస్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.మెదక్ కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 8:55 నిమిషాలకు అమర వీరుల స్మారక స్థూపనికి సమీకృత జిల్లా కార్యాలయ సముదాయము లో తెలంగాణ అమర వీరులకు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అధికారులు శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పిస్తారు.ఉదయం 9 గంటలకు జాతీయ పతాకవిష్కరణ. 9 :1 గౌరవ వందనం స్వీకరణ లాంటి కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

## కులం పేరుతో దళితున్ని చంపిన వారిని చట్ట పరంగా ఉరితియ్యాలి, గుళ్ళోకి రానియ్యని వారికి యావజ్జివ జైలు శిక్ష విధించాలి డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**తెలంగాణ కెరటం / ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి**
హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తన కార్యాలయం లో మాట్లాడుతూ కులం పేరుతో గుడిలోకి రానివ్వకుండా అడ్డుకోవడం కులాల పేరుతో రౌడీయిజం అందుకు నిదర్శనంగా సిద్దిపేట రూలర్ మండలంలోని సీతారాం పల్లి గ్రామంలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన మిట్టపల్లి కృష్ణతో పాటు ఐదుగురు వ్యక్తుల హనుమాన్ మాల ధరించిన వ్యక్తులు అదే గ్రామం హనుమాన్ గుడిలోకి పూజ చేసుకోవడానికి వెళ్లగా అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కులాల పేరు తీస్తూ వారిని అడ్డుకోవడం గుడిలోకి రానివ్వకుండా గేటు మూసివేయడం సరైన పద్ధతి కాదు హనుమాన్ దీక్షలో కులాల అతీతంగా మాల దీక్ష చేపడతారు అలాంటి దీక్షను భంగం కలిగిస్తూ కులాల పేరుతో దేవాలయాలలో రానివ్వకుండా అడ్డుకునే హక్కు మీకు లేదు సనాతన ధర్మం అంటే అగ్ర కులాలకు చెందిన సొత్తు కాదు ప్రతి కుల ప్రతి మనిషి హక్కు మరియు సంగారెడ్డి జిల్లాలో కోహిర్ మండలం బడంపేటలో దోపిడీ కులస్థుల చేతిలో హత్య చేయబడ్డ బేగిరి నరసింహులు తను చేసిన పాపం ఏంటి ఇతర కులానికి చెందిన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు చంపేస్తారా ఆ హక్కు మీకు ఎవరు ఇచ్చారు ఎంతోమంది కులాలకు అతీతంగా మతాలకు అతీతంగా పెళ్లిళ్లు చేసుకుని సుఖసంతోషాలతో జీవిస్తున్నారు టెక్నాలజీ పెరిగింది మనుషుల్లో మార్పు వచ్చింది అయినా కులాలు అంటూ అంటరానివాళ్లంటూ నీచతి నీచంగా వ్యవహరిస్తున్న కొందరు వ్యక్తులు మాత్రం కులాల పేరుతో మతాల పేరుతో అల్లర్లు సృష్టిస్తూ మానవ మనుగడకు ముప్పులా మారారు దేవాలయాల్లోకి రానివ్వకుండా కులాంతర వివాహాలు చేసుకుంటే హత్యలు చేయడం అగ్రకులం అనే పేరుతో రౌడీయిజం చేసే వ్యక్తులను కఠినంగా శిక్షించాలి ఈ శిక్ష మరొక్కసారి వేరే వాళ్ళు ఇలాంటి తప్పులు చేస్తే ఉరి శిక్ష యావజ్జివ జైలు శిక్ష గుర్తుకు రావాలి ఎవరు కూడా ఇలాంటి తప్పుడు పనులకు కులాల పేరు చెబుతూ హత్యలు చేయకుండా పడే శిక్ష గుర్తుకు రావాలి రామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ మహేష్ గౌడ్ ప్రేమ్ కుమార్ రాజు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోలు పై రైతులకు అవగాహన




**తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (మే 31):** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండలం అంబటి పల్లి గ్రామంలో శుక్రవారం లింగాల మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఆధ్వర్యంలో గ్రామంలోని రైతులకు విత్తనాల కొనుగోలు పై అవగాహన కల్పించారు. విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని వారికి సూచించారు. కొనుగోలు చేసేటప్పుడు దుకాణదారుడి దగ్గర నుండి రసీదు కచ్చితంగా పొందాలని సూచించారు.

## గంజాయి తరలిస్తూ ఇద్దరు అరెస్ట్



**తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 31** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం నిషేధిత గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఖేడ్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.ధన్వార్ చౌరస్తాలో మనూర్ ఎస్సై శుక్రవారం వీధిలో భాగంగా పెట్రోల్ లింగ్ నిర్వహిస్తుండగా టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై అనుమానంగా వెళ్తున్న యేసయ్య.విట్టల్ అనే వ్యక్తులను తనిఖీ చేయగా సంచులో బీదర్ తరలిస్తున్న ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ రెడ్డి. ఎస్సై మూడే అంబరయ్య నాయక్ లు ఉన్నారు

## ఉద్యమకారులు నేనావత్ టోపియా నాయక్ మృతదేవానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే

**తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 31** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పలుగుతాండ కు చెందిన తెలంగాణ ఉద్యమకారులు రాష్ట్రంలోని అతి పెద్ద వయసు కలిగి ఉద్యమ సమయంలో జైలు జీవితాన్ని అనుభవించిన వ్యక్తి నేనావత్ టోఫియా 90 సంవత్సరాల వయసు గల వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి టోఫియా నాయక్ మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు జడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, తండా ప్రజలు వారి కుటుంబ సభ్యులు నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## వైకుంఠధామమును సందర్శించిన జిల్లా పంచాయతీ అధికారి



**తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి**
కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని వైకుంఠధామం ను శుక్రవారం నాడు జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి ఆయన పలు సూచనలు ఇచ్చారు. ఎండలు విపరీతంగా ఉన్నందున గ్రామంలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు చేపట్టాలని ఆయన గ్రామపంచాయతీ సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

## ఉద్యోగ రిటైర్మెంట్ నాగేందర్. అజీమ్ :ఖేడ్



**తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి మే 31**
సంగారెడ్డి జిల్లాఈరోజు నారాయణఖేడ్ డిపోలో మెకానికల్ సూపర్వైజర్ అజీమ్. అలాగే మెకానిక్ నాగేందర్ రిటైర్మెంట్ అవ్వడం జరిగింది డిపో మేనేజర్ మల్లేశం అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు. మెకానికల్ ఇంజనీర్ దశరథరావు. సూపర్వైజర్ ఉస్మాన్ ఎస్ టి ఐ నందలాల్. హనుమయ్య నెహ్రూ. ఎస్ డి ఐ విట్టల్ భాస్కర్. సెక్యూరిటీ ఎస్సై సత్యనారాయణ. రాజుగారు. డిపో ఉద్యోగులందరూ అజీమ్ కి నాగేందర్ కి ఘనంగా సన్మానించి వారు చేసిన సేవలు గురించి డిపో మేనేజర్ కొనియాడారు మల్లేశం తెలిపారు. ముఖ్య అతిథిగా నిజాంబాద్ ఎమ్మెల్యే ప్రసాద్హాజరవడం జరిగిందిమార్కెటింగ్ చెల్లించార్జ్ పాండు. స్టోర్ సూపర్వైజర్ శ్రీనివాస్ శివ శంకర్ రాధాకృష్ణ. పి.జే శంకర్. దశరథ్. తదితరులు పాల్గొని సన్మానించడం జరిగింది

## పాంబండ భూమి అన్యాక్రాంతం పై ధర్మసమాజ్ పార్టీ అభ్యంతరం

### - ఆ ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచాలని తహసిల్దార్ కు వినతి



**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి మే 31**
చిగురుమామిడి మండలంలో 840 లో గల 3-12 మూడు ఎకరాల పన్నెండు గుంటల పాంబండ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం పై ధర్మ సమాజ్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేసింది. శుక్రవారం తహసిల్దార్ ఇప్ప నరేందర్ కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కావడం చట్ట విరుద్ధమని అన్నారు. అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూమిని పరీక్షించాల్సిన బాధ్యత అధికార యంత్రాంగం,ప్రభుత్వంపై ఉందన్నారు. ఆ ప్రభుత్వ భూమిని భూమిలేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలకు కేటాయించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంతవరకు ధర్మ సమాజ్ పార్టీ పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. మండల యంత్రాంగం నుండి సరైన స్పందన రాకపోతే ఆర్డీవో కలెక్టర్ ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లా నరేష్, మండల ప్రచార కమిటీ సభ్యులు జిల్లెల్ల సురేష్, రమేష్, నవీన్, నాగరాజు, సంతోష్, కొంకట హరీష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు ఆందోళన

### - అనుమతి లేకుండా ఎల్లమ్మ చెరువు నుండి నీటిని విడుదల చేసిన కాంట్రాక్టర్

### - ఎల్లమ్మ చెరువుతోనే హుస్నాబాద్ ప్రాంతానికి నీటి సౌకర్యం



**తెలంగాణ కెరటం హుస్నాబాద్ ప్రతినిధి మే 31**
హుస్నాబాద్ పట్టణ పరిసర ప్రాంతంలో గల ఎల్లమ్మ చెరువు సుందరీకరణ పనుల కాంట్రాక్టర్ ఇరిగేషన్ అధికారుల అనుమతి లేకుండా చెరువు నుంచి నీటిని కిందికి వదలడం ఏమాత్రం సరైయింది కాదని అఖిలపక్ష నాయకులు శుక్రవారం ఎల్లమ్మ చెరువు దగ్గర ఆందోళనకు దిగారు గుట్టుచప్పుడు కాకుండా కాంట్రాక్టర్ ధర్మయ్య జెసిబి ల సహాయంతో ఎల్లమ్మ చెరువు తూము దగ్గర తవ్వించి అక్రమంగా నీటిని కిందికి వదలడం ద్వారా రైతులు తమ పంట పొలాలకు నీరు నిల్వలను కోల్పోతున్నామని అదేవిధంగా భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటే పరిస్థితి ఏర్పడుతుందని ఇలాంటి దృశ్చర్యకు పాల్పడిన కాంట్రాక్టర్ పై వెంటనే ఇరిగేషన్ అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకుడు మల్లికార్జున్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు శుక్రవారం అఖిలపక్ష నాయకులు స్థానిక ఎల్లమ్మ చెరువును సందర్శించి జరిగిన పరిస్థితిని పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతానికి నీటి జీవాధారం కేవలం ఎల్లమ్మ చెరువుతోనే సాధ్యం అవుతుందని అలాంటి ఎల్లమ్మ చెరువును ఈ వేసవికాలంలో నీటిని కిందికి తోడిస్తే రాబోయే కాలంలో పరిస్థితులు చాలా తీవ్రంగా ఉంటాయని కనీసం తాగడానికి నీళ్లు కూడా ఉండవని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపి పార్టీల నాయకులు మరియు ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థిక అభివృద్ధిని సాధించాలి

- మత్స్య సహకార సంఘాలు బలోపేతం కావాలి
- మత్స్యకారులు లక్షాధికారులు కావాలి
- తెలంగాణ ఫిషరీస్ సొసైటీ అధ్యక్షులు పిట్టల రవీందర్




**తెలంగాణ కెరటం హుస్నాబాద్ ప్రతినిధి మే 31**
తెలంగాణ రాష్ట్రంలో మత్స్య రంగం మీద ఆధారపడి జీవిస్తున్న మత్స్యకారులందరూ లక్షాధికారులుగా ఎదగాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ పిట్టల రవీందర్ ఆకాంక్షించారు శుక్ర వారం మధ్యాహ్నం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండల కేంద్రంలో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మత్స్య సహకార సంఘాల అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశానికి హుస్నాబాద్ మత్స్య రైతుల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షులు పొన్నబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిట్టల రవీందర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యరంగం అభివృద్ధి కోసం మరియు మత్స్యకారుల సంక్షేమం కోసం అమలు తెలుపుతున్న పథకాలను సద్వినియోగపరచుకొని మత్స్యకారులందరూ హార్థికంగా ఎదగాలని ఆయన సూచించారు కేంద్ర ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల భారీ నిధులతో దేశవ్యాప్తంగా అమలు జరుపుతున్న ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం లో భాగంగా ప్రాథమిక మత్స్య సహకార సంఘాలను మరింత బలోపేతం చేయడం కోసం మరియు ఆ సంఘాలలో సభ్యులుగా కొనసాగుతున్న మత్స్యకారులను ఆర్థికంగా అభివృద్ధి పరిచేందుకు అనేక పథకాలను అమలు జరుపుతున్నదని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు ప్రకృతి పర్యావరణ సంస్థ లాంటి స్వచ్ఛంద సంఘాలు మత్స్యకారులను ప్రఖ్యాధికారులను చేసే దిశలో కొనసాగిస్తున్న కృషి ప్రశంసనీయమైనదని ఆయన అన్నారు. తెలంగాణలోని మత్స్యకారులు చేపల పెంపకం విషయంలోనూ పంపిణీ విషయంలోనూ సాంప్రదాయ పద్ధతులకు బదులుగా ప్రపంచవ్యాప్తంగా అందుబాటులోకి వస్తున్న ఆధునిక విధానాలను అలవరచుకోవాలని ముఖ్యంగా విలువల జోడింపు (వ్యాల్యూ ఆడిషన్), చేపల శుద్ధి (ఫిష్ ప్రాసెసింగ్), మార్కెటింగ్ చేపల మరియు రొయ్యల కు సంబంధించిన పచ్చళ్ల తయారీలో అవసరమైన శిక్షణను ఇప్పించేందుకు ప్రకృతి పర్యావరణ సంస్థ లాంటి స్వచ్ఛంద సంఘాలు ఎంతో కృషి చేస్తున్నాయని ఆయన కొనియాడారు. తెలంగాణలో ఉత్పత్తి చేసే చేపలకు ఇతర రాష్ట్రాలతో సహా విదేశాలలోనూ మంచి గిరాకీ ఉన్నదని ఈ అవకాశాలను గ్రామీణ స్థాయి సహకార సంఘాలు కూడా వినియోగించుకున్నప్పుడే మత్స్యకారులు లక్షాధికారులుగా ఎదగలుగుతారని పిట్టల రవీందర్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి పర్యావరణ సంస్థ మత్స్యకార సంఘాల ప్రతినిధి నారదాసు ఈశ్వర్, ముదిరాజ్ మత్స్యకార సంఘం నాయకులు పెంద్యాల ఐలయ్య, గంగాధరి రాజయ్య,ఎడల వనేష్, ఎంపిటిసి బైరి రవీందర్,చింతల బాలరాజు,గీకురు సంపత్ తదితరులున్నారు.


# హై అలర్ట్, రెడ్ అలర్ట్ జారీ చేయబడింది

**తెలంగాణ కెరటంఉమ్మడి మెదక్ జిల్లాప్రధాన ప్రతినిధి మే 31:**
మే 31 నుండి జూన్ 4 వరకు, ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎవరూ (ఓపెన్ స్కై కింద) బయటకు వెళ్లకూడదు, ఎందుకంటే ఉష్ణోగ్రత 45 డిగ్రీల సెల్సియస్ నుండి 55 డిగ్రీల సెల్సియస్‌కు వెళుతుందని వాతావరణ శాఖ తెలిపింది, దీని కారణంగా ఏదైనా ఉంటే ఒక వ్యక్తికి ఊపిరాడకుండా లేదా అకస్మాత్తుగా అస్వస్థతకు గురైనట్లయితే,వెంటనే వైద్యుడిని సంప్రదించండి, తద్వారా వెంటిలేషన్ లేకుండా, మొబైల్ వాడకాన్ని తగ్గించండి, మొబైల్ పేలిపోయే అవకాశం ఉంది, దయచేసి జాగ్రత్తగా ఉండండి మరియు ప్రజలకు తెలియజేయండి. పెరుగు, పాలవిరుగుడు, చెక్క యాపిల్ జ్యూస్ మొదలైన శీతల పానీయాలను వీలైనంత ఎక్కువగా ఉపయోగించండి.

**చాలా ముఖ్యమైన సమాచారం.**

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ డిఫెన్స్. ఈ క్రింది వాటి గురించి పౌరులు మరియు నివాసితులను హెచ్చరిస్తుంది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు 47 నుండి 55 డిగ్రీల సెల్సియస్ మధ్య పెరగడం, క్యుములస్ మేఘాల కారణంగా చాలా ప్రాంతాల్లో ఉక్కిరిబిక్కిరి చేసే వాతావరణం ఉన్నందున, ఇక్కడ కొన్ని హెచ్చరికలు మరియు జాగ్రత్తలు ఉన్నాయి.
కార్ల నుండి వీటిని తొలగించాలి. లి గ్యాస్ కంటెంట్ లైటర్లు లికార్బోనేటేడ్ పానీయాలు లిసాధారణంగా పెర్ఫ్యూమ్ ఉపకరణం బ్యాటరీలు లికారు కిటికీలు కొద్దిగా తెరిచి ఉండాలి (వెంటిలేషన్) 6. కారులోని ఇంధన ట్యాంకును పూర్తిగా నింపవద్దు. లిసాయంత్రం ఇంధనంతో కారుని పూరించండి లిఉదయం కారులో ప్రయాణించడం మానుకోండి లిముఖ్యంగా ప్రయాణిస్తున్నప్పుడు కారు టైర్లను ఓవర్‌ఫిల్ చేయవద్దు. తేళ్లు, పాముల నుండి జాగ్రత్తగా ఉండండి, ఎందుకంటే అవి వాటి రంధ్రాల నుండి బయటకు వస్తాయి మరియు చల్లని ప్రదేశాలను వెతుక్కుంటూ పార్కులు మరియు ఇళ్లలోకి ప్రవేశించవచ్చు.
నీరు మరియు ద్రవాలను పుష్కలంగా త్రాగండి, గ్యాస్ సిలిండర్‌లను సూర్యరశ్మికి గురికాకుండా చూసుకోండి, విద్యుత్ మీటర్లను ఓవర్‌లోడ్ చేయకుండా చూసుకోండి. మరియు ఇంట్లో రద్దీగా ఉండే ప్రదేశాలలో, ముఖ్యంగా విపరీతమైన వేడి సమయంలో మాత్రమే ఎయిర్ కండిషనర్‌లను ఉపయోగించండి. రెండు-మూడు గంటల తర్వాత, 30 నిమిషాలు విశ్రాంతి ఇవ్వండి. 45-47లీ %ూజ%ని 24-25లీకి మాత్రమే ఆపరేట్ చేయండి,ముఖ్యంగా ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల మధ్య సూర్యకాంతికి గురికాకుండా ఉండండి. ఈ విషయాన్ని ఇతరులకు షేర్ చేయాలని కోరారు.

## తెలంగాణాలో ఆరెంజ్ అలర్ట్ జారీ



# ఉపాధి హామీ పెండింగ్ బల్లులు వెంటనే చెల్లించాలి

## - వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్




**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 31**
దోమ :గ్రామీణ ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి .. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నేడు దోమ మండల సూపర్డెంట్ నరేందర్ ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు హెచ్.నత్తయ్య, పి.రఘురాం..మాట్లాడుతూ పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకొని ఉపాధి కూలీలకు రోజుకి 600రూపాయలు వేతనంచెల్లించాలి అని మరియు ఉపాధి హామీ పథకంలో కుటుంబానికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు అయిన టెంటు,మెడికల్ కిట్టు మంచినీళ్లు ఏర్పాటు చేయాలని పని ప్రదేశంలో వడదెబ్బకు గానిఇతర కారణాలతో కానీ చనిపోతే 25 లక్షల ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆదుకోవాలి అని డిమాండ్ చేశారు మరియు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఉపాధి హామీ పథకాన్ని కి ప్రతి సంవత్సరం బడ్జెట్లో నిధులను తగ్గించుకుంటూ వచ్చి పేదల కుటుంబ పోషణ కోసం ఉపయోగకరంగా ఉన్నటువంటి ఈ ఉపాధి హామీ పథకాన్నిరద్దు చేయాలని కుట్ర చేస్తా ఉంది అందుకే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే కూలి భూమి పోరాటాలో ప్రజలందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చెన్నారెడ్డి, కృష్ణ ,ప్రభు తదితరులు పాల్గొన్నారు...

# మూడు లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన కుషాయిగూడ సిఐ, ఎస్సై

**హైదరాబాద్ స్టేట్ బ్యూరో -కుమారస్వామి, మే 31 (తెలంగాణ కెరటం)**
హైదరాబాద్ నగరంలోని కుషాయిగూడలో యాంటీ కరప్షన్ బ్యూరో( ఏసీబీ) దాడులు చేసింది. మే 31వ తేదీ శుక్రవారం కుసాయిగూడ పోలీస్ స్టేషన్ లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. కుషాయిగూడ పోలిస్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. వీరాస్వామి, ఎస్ఐ షఫిలను లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు ఏసీబీ అధికారులు. ఓ ల్యాండ్ కేసును క్లోజ్ చేయడానికి 3 లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో బాధితులు అవినీతి నిరోధక శాఖ అధికారులను ఆశ్రయించారు. దీంతో ఏసీబీ అధికారులు పక్కా ప్లాన్ వేశారు. ఈ క్రమంలో పోలీస్ అధికారులు ఇద్దరు వ్యక్తులను పంపించి రూ. 3లక్షలు లంచం తీసుకున్నారు. ఆ తర్వాత ఏసీబీ.. కుసాయిగూడ పోలీస్ స్టేషన్ పై దాడులు చేశారు. రూ. 3 లక్షలు లంచం డబ్బులు తీసుకుంటూ పోలీసు అధికారులు.. ఇన్స్పెక్టర్,




సబ్ ఇన్స్పెక్టర్, ఓ కానిస్టేబుల్ లు ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. ముగ్గురిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు. వారిని విచారిస్తున్నారు. పోలీస్ స్టేషన్ లో ఏసీబీ సోదాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ సోదాలకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సాయిరామ ఆలయాన్ని సందర్శించిన సంయుక్త కమీషనర్



**తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, మే,31 :**
కోరుట్ల శ్రీ సాయిరామ దేవాలయం వార్షికోత్సవము సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ హైదరాబాద్ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ రామకృష్ణారావు శుక్రవారం స్వామి వారి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కార్యనిర్వహణాధికారి ఆలయ అర్చకులు సిబ్బంది రామకృష్ణారావును స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరము కమిషనర్ రామకృష్ణారావు కార్యాలయంలోని రికార్డులు పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి కె.కాంతారెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



**తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా ప్రతినిధి 31**
వికారాబాద్ పట్టణంలోని నర్సింగ్ గౌలికర్ ఫంక్షన్ హాల్లో జరిగిన ఎన్నెపల్లి ముజీబ్ కూతురి నిఖా లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ.గడ్డం ప్రసాద్ కుమార్. కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,పరిగి నియోజకవర్గ శాసనసభ్యులు టి.రామ్మోహన్ రెడ్డి , సీనియర్ నాయకులు రత్నా రెడ్డి రాములు యాదవ్ , మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్ , ముస్తఫా గారు, లతీఫ్ తదితరులు...

## సీఎం సిపిఆర్ఓ అయోధ్య రెడ్డిని కలిసిన కొండలు గుప్త



**తెలంగాణ కెరటం జగదేవపూర్ మండల ప్రతినిధి మే 31,**
సిద్దిపేట జిల్లా జగదేవపూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుకటపు కొండలు గుప్త జన్మదిన సందర్భంగా గురువారం సీఎం సిపిఆర్ఓ బోరెడ్డి అయోధ్య రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. కొండలు గుప్త మాట్లాడుతూ మాకు అత్యంత సన్నిహితులు మంచి మనసున్న అయోధ్య రెడ్డిని మర్యాద పూర్వకంగా కలవడం జరిగిందని,వారు ఎంతో ఆప్యాయంగా పలకరించి నాకు స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారని సంతోషం వ్యక్తం చేశారు. వారితో పాటు జగదేపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్,నాయకులు పత్తిపాటి రమణాకర్,బొరెడ్డి ఉపేందర్ రెడ్డి,కందూరి అమర్,ఆర్యవైశ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## నాయకుల దౌర్జన్యం...

### - చంపుతామని నాయకుల బెదిరింపులు




**తెలంగాణ కెరటం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి : మే 31**
కాగజ్ నగర్ : మహిళా పట్ట భూమిపై దౌర్జన్యం చేస్తున్న బీజేపీ నాయకులు.. పోలీస్లకు పట్టా భూమి పాస్ పుస్తకం వున్నా మహిళా పుల్ల ఇందిరా కాగజ్ నగర్ మండలం కొత్త సార్సాల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు పట్టాదారిని భూమిలోకి వస్తే హత మారుస్తామని భయ పెట్టిస్తున్నారు. ఈ విషయాన్ని ఈస్గం ఎస్ఐ కు ఫిర్యాదు చేసి నప్పటికి భయబ్రాంతులకు గురి చెస్తున్నారని తమ భూమిని కౌలుకు ఇచ్చిన రైతులను సైతం భయ పెట్టిస్తున్నారని ఆరో పిస్తున్నారు. తమ పట్టా భూమిలోకి ఎలాంటి భాద్యత లేని వ్యక్తులు తమని చంపుతామని భయ పెట్టియ్యడం ఏంటని,తక్షణమే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోని తమ భూమికి అడ్డు రాకుండా చూడాలని పోలీస్, రెవున్యూ అధికారులని కోరుతున్నారు.

# కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి


### - నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్





**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 31 ):** ఎన్నికల నిబంధనలను పక్కాగా పాటిస్తూ, ఓట్ల లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, సజావుగా నిర్వహించాలని నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ సూచించారు. నెలికొండ మార్కెట్ యార్డు లో జూన్ 4న చేపట్టనున్న నాగర్ కర్నూలు పార్లమెంటు నియోజకవర్గ ఓట్ల లెక్కింపును పురస్కరించుకుని కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లకు శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 2వ విడత శిక్షణ తరగతులు నిర్వహించారు. కౌంటింగ్ నిర్వహణ సందర్భంగా పాటించాల్సిన నిబంధనలు, అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈవీఎంల ఓట్ల లెక్కింపు ఎలా చేయాలి, పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును ఎలా చేపట్టాలి అనే అంశాలపై సంబంధిత అధికారులు, సిబ్బందికి వేర్వేరుగా శిక్షణ అందించారు. పలువురు కౌంటింగ్ సిబ్బంది వ్యక్తపరిచిన సందేహాలను మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ నాగర్ కర్నూలు పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఉదయం 6 గంటలకు కౌంటింగ్ సిబ్బంది ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దకు చేరుకోవాలని, రాండమైజేషన్ ద్వారా కేటాయించిన ఆ జాబితాను అనుసరిస్తూ వారికి ఆయా నియోజకవర్గాల వారీగా టేబుళ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. ఓట్ల లెక్కింపు కోసం నాగర్ కర్నూలు, అచ్చంపేట గద్వాల వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి 16 టేబుళ్లు, కల్వకుర్తి, కొల్లాపూర్, అల్లంపూర్ నియోజకవర్గాలకు 14 చొప్పున టేబుళ్లు ఏర్పాటు చేస్తున్నామని, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కు ప్రత్యేకంగా 14 టేబుల్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా సిబ్బంది అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును చేపట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా సమయం వృధా చేయకూడదని, అదే సమయంలో పొరపాట్లకు ఆస్కారం ఉండకుండా పూర్తి అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, పోస్టల్ బ్యాలెట్ ఓటు తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలను అభ్యర్థులు, వారి ఏజెంట్లకు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈవీఎంల ఓట్లను ఒక్కో రౌండ్ వారీగా జాగ్రత్తగా లెక్కిస్తూ, ప్రతి రౌండ్ కు ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులు వచ్చి సరిచేస్తారని, కౌంటింగ్ ప్రక్రియను యధాతథంగా కొనసాగించాలని తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందితో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో వివిధ కార్యకలాపాల నిర్వహణ కోసం నియమించబడిన ప్రతి ఒక్కరూ వారివారి విధులను అంకితభావంతో నిర్వర్తించాలని, అనుమానాలకు, గందరగోళాన్ని తావిచ్చేలా వ్యవహరించకూడదని సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లు అనుమతించబడవని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే సహాయ రిటర్నింగ్ అధికారులను సంప్రదించి వారి దృష్టికి తేవాలని అన్నారు. ముఖ్యంగా కౌంటింగ్ సూపర్వైజర్లు, సూక్ష్మ పరిశీలకులు ఓట్ల లెక్కింపు ప్రక్రియలో క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. కౌంటింగ్ సెంటర్ లో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉంటాయని, సిబ్బందికి అల్పాహారం, భోజనాల కోసం కూడా తగిన ఏర్పాట్లు చేశామని అన్నారు. మైక్రోఒక్సవర్లు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ చేయాలన్నారు. ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పక్కాగా నిబంధనలను పాటిస్తూ, పూర్తి పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో శిక్షణ నోడల్ అధికారి డిప్యూటీ సీఎం గోపాల్ నాయక్ ఎల్ డి ఎం కౌశల్ కిషోర్ పాండే తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు -జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు



**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి లిమే 31)బీ** జూన్ 2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను నాగర్ కర్నూల్ జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ కే. సీతారామారావు ఆదేశించారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయం (ఐడిఓసీ)లోని విసి సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సన్నద్ధతపై అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. వేడుకల ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలంగాణ అవతరణ దినోత్సవ దశాబ్ది వేడుకల్ని నాగర్ కర్నూల్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జూన్ 2వ తేదీన ఉదయం 9 గంటలకు జాతీయ పతాక ఆవిష్కరణ జరుగుతుందని, ఇట్టి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జాతీయ పతాకావిష్కరణ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ చేయనున్నట్లు చెప్పారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి, పతాకావిష్కరణ అనంతరం కలెక్టర్ సందేశం అనంతరం కార్యక్రమం ముగుస్తుంది అన్నారు. ముగుస్తుందన్నారు. ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు కార్యాలయాల సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం ఉదయం 9:00 గంటలలోపే జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేయాలని చెప్పారు. మండల కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీ ల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశం లో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, సి సెక్షన్ సూపరింటెండెంట్ జాకీర్ అలీ, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# 100 చెంచు కుటుంబాలు ఉపాధి పొందేల మన్ననూరులో షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తాం

### - రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ. శరత్

### - చెంచులక్ష్మి మ్యూజియం పూర్తిస్థాయి హంగులతో పునరుద్ధరిస్తాం

**తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (మే 31):** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండల పరిధిలోని మున్ననూరు గ్రామాన్ని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎ. శరత్, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ తో కలిసి శుక్రవారం పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయన చెంచులక్ష్మి మ్యూజియం పరిసరాలు, షాపింగ్ కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించారు మ్యూజియంలో ఉన్న మరమ్మతులను చేపట్టేందుకు ప్రణాళికలు తయారుచేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. మ్యూజియం ఆవరణలో పర్యాటక షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి 100 మంది చెంచులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అన్నారు. అనంతరం సానిటరీ నాప్కిన్ కేంద్రం పరిశీలించి, యంత్రాలు ప్లాన్ చేయడం లేదని చెంచు మహిళలు తెలపడంతో భద్రాచలంలో నడిచే నాప్కిన్ కేంద్రం మాదిరిగానే ఈ యంత్రాలు పనిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం మున్ననూర్ ఐటీడీఏ కార్యాలయంలో అధికారులతో కలిసి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. చెంచులక్ష్మి మ్యూజియం అభివృద్ధితోపాటు పూర్తిస్థాయి హంగులతో పర్యాటకులకు మరింత ఆహ్లాదకరంగా పునరుద్ధరణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. స్థానిక యువతకు ఉపాధి లభించేలా చర్యలు ఉండాలని సూచించారు. ఐటిడిఏ కార్యాలయానికి పూర్తిస్థాయి అధికారులను నియమించేలా ముఖ్యమంత్రి దిష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక చెంచు గిరిజన ప్రజాప్రతినిధులు నాయకులు కలిసి గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ కు పలు సమస్యలను వివరించారు. ఐ టి డి ఏ కార్యాలయానికి ప్రత్యేక భవనం కేటాయించాలని అధికారు యంత్రంగాన్ని ఏర్పాటు చేయాలని వినతి పత్రాలు సమర్పించారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ భద్రాచలం ఐటిడిఏ మాదిరిగా అధునాతన సౌకర్యాలతో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూఈ ప్రాంతంలో ఉన్న స్థానిక చెంచు నిరుద్యోగులకు సుమారు 100 కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయని శ్రీశైలం జాతీయ రహదారి వెంట షాపింగ్ కాంప్లెక్స్ కోసం కలెక్టర్ కు, ఇన్చార్జి పిఓ ఇప్పటికే ప్రతిపాదనలు పంపారని, అందుకు సంబంధించి స్థల



సేకరణ పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించామన్నారు. చెంచులక్ష్మి టూరిజం హోటల్లో ట్రైబల్ మ్యూజియాన్ని పూర్తి హంగులతో పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని మ్యూజియంతో పాటు పర్యాటకులకు మరింత ఆహ్లాదకరంగా ఉండేలా సాయంత్రం వేళల్లో ఒక ప్రత్యేక షోగా ఉండబోతుందన్నారు. చెంచు గురుకుల పాఠశాలల సమన్వయకర్త ఆర్ సి ఓ కార్యాలయం మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఉండడం వల్ల ఇబ్బందులుతలెత్తుతున్నాయని, నాగర్ కర్నూల్ జిల్లాలోనే అత్యధికంగా గిరిజన పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలు ఉండటం వలన టీటీజీ గురుకులాల ఆర్సిఓ కార్యాలయాన్ని మన్ననూర్ ఐటిడిఏ కార్యాలయానికి బదిలీ చేస్తున్నామన్నారు. అలాగే 11 పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మంచినీరు అందించేందుకు ఆరో ప్లాంట్ లు కావాలని ప్రతిపాదనలు వచ్చాయని వాటిని కూడా మంజూరు చేస్తున్నామన్నారు. గతంలో చెంచు రైతులకు ప్రతి ఏడాది విత్తనాలు ఎరువులు పూర్తి సబ్సిడీతో ప్రభుత్వం సరఫరా చేసేందుకు దానిని కూడా పునరుద్ధరిస్తున్నామని, తక్షణమే కావలసిన విత్తనాలను కొనుగోలు చేయాలని అధికారులకు ఆదేశించామన్నారు. చెంచు మహిళా సమాఖ్య ద్వారా జ్ఞాపకం యూనిట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ అది ఉపయోగకరంగా లేకపోవడంతో ప్రస్తుతం భద్రాచలం ఐటీడీఏలో కొనసాగుతున్న యూనిట్ను పరిశీలించి అదే తరహాలో తిరిగి పునరుద్ధరణ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఇన్చార్జి పిఓ రోహిత్ గోపిడి, డిటిడిఓ కమలాకర్ రెడ్డి ఐటిడిఏఓ జాఫర్ జిసిసి మేనేజర్ సంతోష్ ఇంజనీరింగ్ శాఖ డి ఈ వెంకటేశ్వర సింగ్ తాసిల్దార్ సరిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: మక్తల్ ఎస్సై2 ఆచారి

### - జిల్లా లిఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు





**తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.** మక్తల్ మండలంలోని కాట్రేవుపల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాలు, దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లిమక్తల్ %ూ×%2 ఆచారి లి మాట్లాడుతూ.... ప్రజలు గ్రామాలలో కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపించిన, ఎవరిపైనా అనుమానం ఉన్న వారి నుండి అప్రమత్తంగా ఉండాలని, దొంగతనాలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. మరియు మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి, గుట్కా, మద్యపానం మొదలవాటీకి దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు సేవించడం వల్ల అనారోగ్య కారణాల పాలవుతారని మరియు ఆర్థికంగా కుటుంబాలు దెబ్బతింటాయని, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం అవుతాయని కావున ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మరియు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామ పెద్దలు, పోలీసు సిబంది, కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్ మొదలగు వారు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతం చేయాలి

### - అమ్మ ఆదర్శ పాఠశాల పనులనుపరిశీలించిన

### -జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి



**తెలంగాణ కెరటం: దౌల్తాబాద్ /రాయపోల్ ప్రతినిధి:మే 31** జూన్ 12న పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల మౌలిక వసతులు, అభివృద్ధి పనులను పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాయపోల్ మండలంలోని అనాజీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, రాయపోల్ ప్రాథమిక పాఠశాలలో అమ్మ- ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యా విధానాలను బలోపేతం చేయడం కోసం పాఠశాలల్లో మౌలిక వసతులు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని దానిలో భాగంగానే గతంలో ఉన్న ఎస్ఎంసి కమిటీలను రద్దుచేసి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను నియమించడం జరిగిందన్నారు. పాఠశాలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలు పాఠశాల విద్యార్థుల బోధనకు సంబంధించి విధివిధానాలను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టడం జరుగుతుందన్నారు. వేసవికాలం సెలవుల అనంతరం పాఠశాలలు జూన్ 12వ తేదీన పునప్రారంభించబడతాయని అప్పటి వరకు అన్ని పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్లకు సూచించడం జరిగిందన్నారు. రాయపోల్ మండలంలో పరిశీలించిన పాఠశాలలో మరుగుదొడ్లు, విద్యుదీకరణ, త్రాగునీరు వంటి పనులను పరిశీలించడం జరిగిందన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అందరూ సహకరించి పాఠశాలలను అభివృద్ధి చేసుకోవాలని పేర్కొన్నారు. పనుల నాణ్యతలో రాజీపడితే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సమ్మ, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు సమాజ సేవలో భాగస్వామ్యం కావాలి

### -33సంవత్సరాలుగా ఇసాక్ ఖాన్ సేవలు భేష్

### -ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి

### - ఘనంగా ముదిమాణిక్యం కార్యదర్శి ఎండి ఇసాక్ ఖాన్ పదవి విరమణ




**తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి మే 31** పదవి విరమణ పొందిన ఉద్యోగులు సమాజసేవలో భాగస్వామ్యం కావాలని, ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరని చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముది మాణిక్యం గ్రామపంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇసాక్ ఖాన్ పదవి విరమణ వేడుకలను శుక్రవారం మండల పరిషత్ లో ఘనంగా నిర్వహించారు. ఈ పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ వినీత రెడ్డి హాజరై మాట్లాడుతూ కార్యదర్శి ఇసాక్ ఖాన్ 10సంవత్సరాలు పట్టు పరిశ్రమలో పట్టు రైతులకు ఎన్నో సేవలు అందించి, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా 23 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వర్తించడం గొప్ప విషయం అన్నారు. ఎక్కడ ఎలాంటి రీమార్క్ లేకుండా ఇసాకన్ తన విధులను నిర్వర్తించారని గుర్తు చేశారు. పలువురు మాట్లాడుతూ ప్రజలతో మామకమవుతూ ప్రజలకు ఏ అవసరం ఉన్న తనదైన శైలిలో స్పందిస్తూ ఉండే ఇసాక్ ఖాన్ ఉద్యోగ విరమణ పొందడం బాధాకరమైనప్పటికీ తప్పదని పేర్కొన్నారు. మండల పరిషత్ అధికారులు,సిబ్బంది, గ్రామపంచాయతీ కార్యదర్శులు ఇసక్ ఖాన్ సేవలను గుర్తు చేశారు. తనకు ఎల్లవేళలా సహకరించిన ప్రజలకు,అధికారులకు,ప్రజా ప్రతినిధులకు,నాయకులకు కార్యదర్శి ఇసాక్ ఖాన్ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఇసాక్ ఖాన్ దంపతులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, సూపరిడెంట్ కాజా మొయినుద్దీన్, గ్రామపంచాయతీ కార్యదర్శులు,పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గెస్ట్ హౌస్ ఎప్పుడు క్లీన్ ఉండదు. హడావుడిగా శుభ్రం చేయడం తగదు: సిఐటియు నాయకుడు గోవింద్ రాజ్

**ెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి.**

స్థానిక మక్తల్ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పొగ మంచుతో జూన్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆర్ అండ్ బి లో క్లీన్ చేస్తున్న సందర్భంలో నెలలు తరబడి క్లీన్ చేయకపోవడంతో%ూజు% లు హడావుడిగా జూన్ 2న ఆర్ అండ్ బి కార్మికులతో వెడ్డిచాక చేయిస్తూ . వాస్తవంగా ఆర్ అండ్ బి కి. స్లీపర్.. మరియు అటెండర్ లేని సందర్భంలో, గ్యాంగ్ మెన్ తో పని చేయించుకుంటున్నారు మక్తల్ టు అనకొండ రోడ్డు ఆర్ అండ్ బి పనులు చేస్తున్న కార్మికులతో అదనపు పనితో ఆర్ అండ్ బి



గెస్ట్ హౌస్ లో పని చేయించుకుంటున్నరు. తక్షణమే, అటెండర్, సిప్పారు నియమించగలరు. లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. సిఐటియు జిల్లా కో కన్వీనర్ గోవిందరాజ్ హెచ్చరించా చారు.

## పదవి విరమణ పొందిన శ్యామ్ సుందర్ కి ఘనంగా వీడ్కోలు కార్యక్రమం



**తెలంగాణ కెరటం/ మహబూబాబాద్ జిల్లా**

పోలీస్ డిపార్ట్మెంట్లో కానిస్టేబుల్ నుండి ఎస్సై వరకు 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని ఈరోజు పదవి విరమణ చేసిన పి శ్యామ్ సుందర్ ( ఎస్సై ట్రాఫిక్ మహబూబాబాద్ )ని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ కేకెన్ ఐపీఎస్ శ్యామ్ సుందర్ ని అభినందించి శాలువతో సన్మానించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా 40 సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసుకుని కానిస్టేబుల్ నుండి ఎస్సై వరకు పదోన్నతి పొంది ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసే అందరి మన్నాలను పొందారని శుభాకాంక్షలు తెలియజేస్తూ మెమొంటో అందజేశారు మహబూబాబాద్ పోలీస్ విభాగంలో సుదీర్ఘంగా విధులు నిర్వహించి పదవి విరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని పదవి విరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబాలలో ఏ లాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించవచ్చని ఈ సమావేశంలో పదవి విరమణ చేసిన ఎస్ఐ శ్యాంసుందర్నీ వీది నిర్వాహణలో ఎదురైన అనుభవాలను ఎస్పి అడిగి తెలుసుకున్నారు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించినారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు టౌన్ సిఐ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులను రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో గుర్తించాలి

**తెలంగాణ కెరటం స్టేట్ బ్యూరో**



బాపు రావు తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించిన జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు గుర్తించాలని ప్రభుత్వాన్నికోరారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గల ప్రజలుప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాలను ప్రపంచ నలుమూలనకు తెలిసేలా చేసింది జర్నలిస్టులే అని పేర్కొన్నారు

## అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పర్యవేక్షణ



**తెలంగాణ కెరటం మద్దూరు ప్రతినిధి మే(31):** ఈరోజు దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ మరియు దుల్మిట్ట గ్రామాలను ఎంపిడిఓ రామ్మోహన్,ఎంపీఓ ఖాజా మొయినుద్దీన్ కలిసి సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పర్యవేక్షణ చెసి ఇట్టి పనులు నాలుగు రోజుల లోపు పూర్తి చేయాలని తెలియచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎఇ పీఆర్,ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి రాజు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నామకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ



**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 31:**

నామకరణ కార్యక్రమం పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి పట్టణంలోని పర్ణిక ప్యాలస్ హొటల్లో కామారెడ్డి డిసిసి అధ్యక్షుడు కైలాస శ్రీనివాసరావు మనవడి నామకరణం కార్యక్రమం శుక్రవారం ముఖ్య అతిధిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని ఆశీర్వదించడం జరిగింది అని కామారెడ్డి జిల్లా డిసిసి చైర్మన్ కైలాస్ శ్రీనివాస్ తెలిపారు.

# మద్యం మత్తులో ఇద్దరి వ్యక్తులను తీవ్రంగా గాయపరిచిన నలుగురు యువకులు




**దుబ్బాక: మే 31, (తెలంగాణ కెరటం):**
మద్యం మత్తులో ఇద్దరు వ్యక్తులను నలుగురు యువకులు తీవ్రంగా దాడి చేసి గాయపరిచిన ఘటన దుబ్బాక పట్టణ శివారులోని గంగమ్మ గుడి వద్ద గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారము విష్ణు, మహమ్మద్ రాషాద్ అనే ఇద్దరు యువకులు వారి కారులో గంగమ్మ గుడి వద్ద ఉండగా, దుబ్బాక పట్టణానికి చెందిన నలుగురు యువకులు దేవుని రమణ, పరస భాస్కర్, రాచమల్లు వినోద్ అలియాస్ బొమ్మ, ఆలేటి శరత్ అనే నలుగురు యువకులు తీవ్రంగా మద్యం తాగి, లచ్చ పేట నుంచి దుబ్బాకకు కారులో వస్తున్నారు. గంగమ్మ గుడి సమీపంలో ఎదురుగా వస్తున్న కారులో ఉన్న విష్ణు ,మహమ్మద్ రాషాద్ లను అడ్డగించి, బీరు బాటిలతో వాళ్లపై విచక్షణారహితంగా దాడి చేశారు దానితోపాటు వారి కారును విచక్షణ రైతంగా ధ్వంసం చేశారు. ఈ నలుగురి దాడిలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. అక్కడి స్థానికులు వెంటనే వారిద్దరిని చికిత్స నిమిత్తము తరలించి, దుబ్బాక 100 పడకల ఆసుపత్రికి, అక్కడి నుంచి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన మహమ్మద్ రసాద్ భార్య నస్రీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు నలుగురు యువకులపై హత్యాయత్నం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం ఉదయం నలుగురు యువకులను అదుపులోకి తీసుకొని, వారిని రిమాండ్కు తరలిస్తున్నట్టు తెలిపారు. వ్యక్తిగత కక్షలు మనసులో పెట్టుకొని, ఈ దాడి చేసినట్టు పోలీసుల విచారణలో తేలిందని తెలిపారు.

# కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఉర్దోండ వనిత రవి ఎన్నిక ప్రమాణ స్వీకారం

**తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి 31:** కామారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ ఉర్దోండ వనిత రవి ఎన్నిక ప్రమాణ స్వీకారం అనంతరం మర్యాదపూర్వకంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని కలిసి వారి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పదవిని దుర్వినియోగం చేస్తూ అనేక అవినీతి అక్రమాలు పాల్పడ్డారు.కామారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అవినీతి రహిత పాలన అందిస్తుంది. భూ కబ్జాలు ఇంటి పర్మిషన్లకు లంచాలు లేకుండా అందరికీ ఒకేలా పాలన అందిస్తుంది. గత ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టారు అవినీతితో నిండిపోయి బిఆర్ఎస్ పార్టీ కంపు కొడుతుంది. ప్రతిపక్షంలో ఉన్న కేసీఆర్ కేటీఆర్ కాంగ్రెస్ పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు ధాన్యం కొనుగోలు జరగడంలేదని విత్తనాలు లభించడం లేదని అబద్ధపు ప్రచారం చేస్తున్నరు.రబి (యాసంగి) సీజన్లో రికార్డ్ స్థాయిలో ఎప్పుడు లేని విధంగా ఒక నెలరోజు ముందే మే 30 లోపు 99% ప్యాడి కొనుగోలు పూర్తిచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కొనుగోలు చేసిన ధాన్యానికి 94% మంది రైతులకు వారి అకౌంట్లో డబ్బులు కూడా వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు 3 లక్షల 11 వేల598 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం.గతంలో జూన్ 15 వరకు రైతుల వద్ద నుండి ప్యాడి కొనుగోలు చేసేవారు కానీ ఈసారి మే 30 వరకు రైతుల వద్ద నుండి పూర్తిస్థాయిలో ప్యాడి కొనుగోలు చేయడం జరిగింది.వ్యవసాయ శాఖ అధికారి తో మాట్లాడి రైతులకు విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి అన్నారు.జిగులు పెద్దజనము జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 3,800 బ్యాగులు అందించామని ఇంకా అందుబాటులో ఉన్నాయని తెలిపారు.కెసిఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో అనావృష్టి వల్ల ఆరుసార్లు పంట నష్టపోతే ఒక్కసారి కూడా పంట నష్టపరిహారం అందించలేదు కనీసం వారిని పరామర్శించిన పాపాన పోలేదు.కెసిఆర్ వేల కోట్ల అవినీతితో మేడిగడ్డ కృంగిపోయింది పంటలకు నీరు అందుతాయి అన్న రైతుల ఆశలు సన్నగిల్లాయి.ఫోన్ ట్యపింగ్ కేసులో కేటీఆర్ జైలుకుపోయే రోజులు దగ్గరపడ్డాయి.ఇక మీరు వెళ్లాల్సింది ప్రజల వద్దకు కాదు జైలుకే అకాల





వర్షాలు, వడగళ్ళు కు పంట నష్టపోయిన రైతులను ఊహించిన రీతిలో కామారెడ్డి నియోజకవర్గంలో పదివేల ఎకరాలకు 9500 మంది రైతులకు 100 కోట్ల నష్టపరిహారం అందించి ఆదుకున్న ఘనత షబ్బీర్ అలి కాంగ్రెస్ పార్టీది.కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించింది రైతుల పంట బీమా రుసుము కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చెల్లిస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర చిహ్నాన్ని మార్చారని సోషల్ మీడియాలో అబద్ధపు ప్రచారం జరిగింది .తెలంగాణ రాష్ట్ర గీతం మాత్రమే రూపొందించాం ఇలాంటి చిహ్నాలను మార్చలేదు అన్నారు.

## హరితహారం మొక్కలను నరికిన గుర్తుతెలియని వ్యక్తులు

**తెలంగాణ కెరటం: దౌల్తాబాద్ రాయపోల్ ప్రతినిధి: మే 31:**



ప్రభుత్వాలు అంగు ఆర్భాటాలతో కోట్ల రూపాయలు ఖర్చు చేసి రోజురోజుకీ అంతరించిపోతున్న అడవుల విస్తీర్ణాన్ని పెంచడానికి వివిధ రకాల కార్యక్రమాల పేరుతో మొక్కలను నాటి పెంచాలని ఉద్దేశంతో హరితహారం ద్వారా గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో మొక్కలు నాటుకుంటూ వాటిని సంరక్షించే బాధ్యత ప్రజలను భాగస్వాములు చేస్తూ అధికారులు ప్రజాప్రతినిధులు తీసుకున్నారు. కరోనా మహమ్మారి వలన ఆక్సిజన్ యొక్క విలువ అవసరం అందరికీ తెలిసినప్పటికీ మొక్కలను పెంచడంలో మాత్రం ప్రజలు సహకరించడం లేదు. ప్రస్తుతం ఎండాకాలంలో 50 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు కావడం విపరీతమైన ఎండల వలన ప్రజలు తట్టుకోలేనంత తీవ్రస్థాయిలో ఎండ తీవ్రత ఉంటుంది. అలాగే వాతావరణ కాలుష్యం, చెట్ల నరికివేత వలన వాతావరణంలో ఉండే వాయువులలో ఆక్సిజన్ పరిమాణం రోజు రజుకు తగ్గిపోతుంది. దానివలన ఓజోన్ పొరకి రంధ్రాలు పడి సూర్యుని నుండి వెలువడే అతినీలలోహిత కిరణాలు మానవులు, జంతువులు, వృక్షాల మీద నేరుగా పడి వివిధ రకాల వ్యాధులు సంభవిస్తున్నాయి. ప్రాణకోటికి జీవాధారమైన ఆక్సిజన్ వాయువు ఉత్పత్తి పెరగాలంటే కరువు కాటకాలు లేకుండా సరైన మోతాదుల వర్షాలు కురవాలంటే అధిక శాతంలో చెట్లను పెంచాలి. అది రేపటి తరాలకు భవిష్యత్తును ఇస్తుంది. అలాంటిది మరిచి రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి గ్రామంలో ఎల్లమ్మ గుడి వద్ద ఒక రైతు హరితహారంలో నాటి ఏపిగా పెరిగిన నాలుగు చెట్లను నరికివేశాడు. ఒక్క మొక్క నాటడానికి ఉపాధి హామీ పథకంలో డబ్బులు చెల్లించి చెట్టుకు అవసరమైన నీరు పోసేందుకు కూలీకి డబ్బులు చెల్లించి ఎంతో ఖర్చు పెట్టి మొక్కలను పెంచుతున్నారు. అవి మొలకెత్తి పెరిగిన తర్వాత ఎవరి ఇష్టానుసారంగా వారు నరుక్కుంటూ వెళ్తున్నారు. దాని వలన తీవ్ర ప్రమాదం ఏర్పడుతుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు మొక్కల యొక్క ప్రాధాన్యత పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇలా చెట్లను నరికివేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటే అడవుల విస్తీర్ణాన్ని పెంచడంలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది. లేనియెడల బూడిదల పోసిన పన్నీరులాగే నీరుగారిపోతుంది.




## ఉర్సు ఉత్సవాలకు పోటెత్తిన భక్తజనం

**- మల్లేశం పల్లి లో కిక్కిరిసిన జనం**

**- షాదులబాకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

**తెలంగాణ కెరటం: దౌల్తాబాద్ /రాయపోల్ ప్రతినిధి : మే 31:**



భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న కోరిన కోరికలు తీర్చే దౌల్తాబాద్ మండలం మల్లేశం పల్లి గ్రామంలో శుక్రవారం సయ్యద్ షాదుల్లా బాబా 11 లో గ్రంథం పూజలతో పాటు శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక ప్రార్థనలు చేసిన అనంతరం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తండోప తండాలుగా మల్లేశం పలుకు చేరుకోగా గ్రామం మొత్తం జన సందోహంగా మారింది.షాదులబాబా దుర్గా వ్యవస్థాపకులు సయ్యద్ రహీం మహేష్ ఆధ్వర్యంలో భక్తులందరికీ దర్శనం కల్పించారు. ప్రతి ఏటా మే చివరి వారంలో ఇక్కడ ఉర్సు ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఉదయం నుంచి పెద్ద ఎత్తున తరలి రావడంతో షాదులాబా దర్గ జనంతో కిటకిటలాడింది. మధ్యాహ్నం నుంచి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మల్లేశం పల్లి గ్రామంలో షాదులాబా దర్గ ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యల తరలివచ్చి విజయవంతం చేయడం పట్ల గ్రామ మాజీ సర్పంచ్ ధర సత్యనారాయణ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్‌పై అసత్య కథనాలు

**- బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో బాల్కసుమన్ ఫిర్యాదు**



**హైదరాబాద్ స్టేట్ బ్యూరో, మే 31, (తెలంగాణ కెరటం):** హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై దుష్ప్రచారం చేస్తూ ప్రసారం చేసిన ఓ వార్త ఛానల్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ శుక్రవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇటీవల లిక్కర్ స్కాంకు సంబంధించిన వార్తలు ప్రచారం చేస్తూ కేసీఆర్ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసేలా పలు ఛానల్స్ కథనాలను ప్రసారం చేశాయని అన్నారు. మీడియా ఎలాంటి నిర్ధారణ లేకుండా గొప్ప నాయకుడిపై అసత్యాలతో కూడిన వార్త కథనాలను ప్రచారం చేయడం సరికాదని అన్నారు. ఇకనైనా మీడియా నిర్ధారణ చేసుకొని వార్త కథనాలు ప్రసారం చేయాలని బాల్క సుమన్ విజ్ఞప్తి చేశారు. కాగా.. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్(ఎస్ఐబీ) కేంద్రంగా సాగిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో తొలిసారి మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ పేరు వెలుగులోకి వచ్చింది. కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులు, పార్టీలో ఆయన సన్నిహితుల వ్యవహారాలను చక్కబెట్టేందుకే తామంతా కలిసి పనిచేశామని టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ (ఓఎస్డీ) రాధాకిషన్‌రావు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తెలిపారు.

## వడదెబ్బ తగిలి ఎన్నికల విధుల్లో ఉన్న ఆరుగురు జవాన్‌లు మృతి..




**మిర్జాపూర్:** దేశంలో ఎండలు మండిపోతున్నాయి. దాదాపు అన్ని రాష్ట్రాల్లో 45 నుంచి 50 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాంతో ప్రజలు వేసవితాపాన్ని తాళలేక అల్లాడుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని మిర్జాపూర్‌లో వడదెబ్బ తగిలి ఎన్నికల విధుల్లో ఉన్న ఆరుగురు జవాన్‌లు మరణించారు. ఇవాళ 23 మంది జవాన్‌లు వడదెబ్బతో మా ఆస్పత్రిలో చేరారని, వారిలో ఆరుగురు చికిత్స పొందుతూ మరణించారని, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని మిర్జాపూర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ ఆర్బీ లాల్ చెప్పారు. మరణించిన జవాన్‌లలో తీవ్ర జ్వరం, హై బీపీ లెవల్స్, హై షుగర్ లెవల్స్ ఉన్నాయని, అదే మరణానికి కారణమైందని అన్నారు. బీపీ, షుగర్ లెవల్స్ అధికంగా ఉంటే బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉందని ఆర్బీ లాల్ చెప్పారు. వడదెబ్బ తగిలిన జవాన్‌లు అందరూ ఇక్కడ ఎన్నికల్లో ఉన్నట్లు చెప్పారని, తమ దగ్గరికి రావడానికి ముందు వాళ్లు సొమ్మసిల్లి పడిపోయినట్లు తెలిపారని అన్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, **EDITOR: KUKKLA RAJU. RNI No. TELTEL/2022/82307** Cell : 9032191112 **Email;Telanganakeratamnewspaper@gmail.com https.// telanganakeratam.net**